నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 12 ఏప్రిల్ 2024 | పేజీలు 12



## కమ్ముకొస్తున్న కాలుష్యం

**ప్రతి ఏటా పక్షుల కేంద్రానికి విదేశీ పక్షులు రాక తగ్గుముఖం**

**నేలపట్టు పక్షుల కేంద్ర పరిసరాల్లో కమ్ముకొస్తున్న కాలుష్యం**

**విదేశీ పక్షుల విడిది కేంద్రంగా నేల పట్టుకు ప్రాధాన్యం**

**పజానీకం నెలబల్లి పంచాయతీలో ఏర్పాటు కానున్న టైల్స్ పరిశ్రమ నేలపట్టు పక్షుల కేంద్రం సేఫ్ జోన్ నిషేధిత ప్రాంతానికి దూరంగా ఉందా?**

**ప్రజలతోపాటు, పక్షుల ఆరోగ్యంపై ప్రభావం చూపనున్న వాయు కాలుష్యం**



మండల పరిధిలోని నెలబల్లి గ్రామపంచాయతీలో, నేలపట్టు పక్షుల కేంద్రానికి సమీపంలో, కల్లగుంట ఫ్లైఓవర్ బ్రిడ్జి దగ్గర, రోసనూరు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు ప్రక్కనే ఓ భారీ టైల్స్ పరిశ్రమ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

మిగతా 2 లో

దొరవారిసత్రం మేజర్ న్యూస్
తిరుపతి జిల్లా, దొరవారిసత్రం మండల పరిధిలోని విదేశీ పక్షులకు నెలవైన నేలపట్టు పక్షుల కేంద్రంకు జాతీయస్థాయిలో పర్యాటక కేంద్రంగా గుర్తింపు ఉంది. ఆసియా ఖండంలోని ప్రాముఖ్య పక్షుల కేంద్రాలలో ఒకటిగాఉంది. పక్షుల పర్యాటక కేంద్రం నేలపట్టు సమీప పరిసరాల్లోనే కుటీర, ఓ మోస్తరు పరిశ్రమల ఏర్పాటుతో కాలుష్య ప్రభావం విదేశీ పక్షుల పై పడి ప్రతి ఏడాది20 శాతం విదేశీ పక్షులు జాడ తగ్గుముఖం పడుతున్నాయి. పక్షుల కేంద్రం చుట్టూ ఏర్పాటుచేసిన రక్షణ గోడ నిర్మాణం నుండి 2 కిలోమీటర్ల వరకు కర్మాగారాలు, కాలుష్యాన్ని విడుదల చేసే ఏ చిన్నపాటి పరిశ్రమ కూడా నిర్మించకూడదన్న నిబంధన ఉంది. అయితే ఈ పక్షుల కేంద్రానికి సమీపంలోని జాతీయ రహదారి ప్రక్కన సిమెంట్ బ్రిక్స్ పరిశ్రమను ఎలా ఏర్పాటు చేశారు అన్ని ప్రజలలో ప్రశ్నగా కూడా ఉంది. అంతేకాకుండా భారీ స్థాయిలో ఇటుక బట్టి పరిశ్రమలు ఏర్పాటై వాటి నుండి వెలువడే పొగ గాలి నాణ్యతను దెబ్బతీసే పరిస్థితి కూడా ఉందని ఆలోచన ప్రజల్లో ఉంది. మనిషికి స్వచ్ఛమైన వాయువు ఎంత అవసరమో! అదే స్థాయిలో ఆరోగ్యవంతంగా ఉండాలంటే పక్షులకు కూడా నాణ్యత 2.5 పి యం కలిగిన స్వచ్ఛమైన కాలుష్యం లేని ప్రాణవాయువు అవసరమే. అయితే నేడు కాలుష్యం లేని నేలపట్టు పక్షుల పరివాహక ప్రాంతం కాలుష్య బారిన పడే రోజులు సమీపిస్తున్నాయి.

## ఆదర్శ నగరంగా తిరుపతిని తీర్చిదిద్దుతా

**వైసీపీ పాలనలో గాడి తప్పిన అభివృద్ధి : ఆరణి శ్రీనివాసులు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్**
జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను బలపరిచి తనను గెలిపిస్తే తిరుపతిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహ కారంతో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని తెలు గుదేశం బిజేపీ బలపరుస్తున్న తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కోరారు. ప్రచారంలో భాగంగా గురువారం ఎస్ జి ఎస్ కాలేజీ గ్రౌండ్, బాబు జగ్జీవన్ రామ్ పార్కులలో వాకర్స్ తో కలిసి ఆరణి శ్రీనివాసులు నడిచి వాళ్ల సమస్యలు తెలుసుకుంటూ ఆప్యాయంగా మా ట్లాడుతూ వాకర్స్ తో ముచ్చటిస్తూ తనను గెలిపించాలని అభ్యర్థించారు.

మిగతా 2 లో

**పట్టుదలతో పని చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ**

## విజయం దిశగా అడుగులు వేద్దాం

**వైఎస్సార్సీపీ ఆత్మీయ సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్**
పట్టుదలతో పని చేసి వైయస్సార్సిపి విజయం దిశగా అడుగులు వేద్దామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు.పలమనేరు నియోజకవర్గం లోని పెద్దపంజాణి మండల కేంద్రంలో గురువారం జరిగిన వైఎస్సార్సీపీ ఆత్మీయ సమావేశానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పెద్దపంజాణి మండలంలో 6 వేల ఓట్ల మెజారిటీ వచ్చిందని,ఈ సారి 10 వేల ఓట్లు మెజారిటీ వచ్చేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ ఎన్నికలు మనకు చాలా ముఖ్యమని ఇప్పటికే తెలిపారని గుర్తు చేశారు.వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ప్రతి ఇంటికి, ప్రతి కుటుంబానికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో లబ్ది చేకూర్చారని పేర్కొన్నారు.

మిగతా 2 లో

## చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన 'డాలర్స్' దివాకర్ రెడ్డి

వివరాలు 4 లో



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న చంద్రబాబునాయుడు

## తిరుమలలో నకిలీ ఐఏఎస్ అధికారి



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో నకిలీ ఐఏఎస్ అధికారి పై పోలిసులుకు పిర్యాదు చేసిన టిటిడి విజిలేన్స్ అధికార్లు .జాయింట్ సెక్రటరి హెూదాలో శ్రీవారి దర్శనానికి సిఫార్సు లేఖ సమర్పించిన నకిలి ఐఏఎస్ అధికారి నరశింహ రావు.నరశింహరావు వైఖరి పై అనుమానంతో విజిలేన్స్ అధికార్లుకు సమాచారం అందించిన అదనపు ఇఓ కార్యాలయ సిబ్బంది.నకిలి ఐఏఎస్‌ని అదుపులోకి తీసుకోని పోలిసులుకు పిర్యాదు చేసిన విజిలేన్స్ అధికార్లు.గతంలో కూడా గుంటూరు,విజయవాడలో ఇదే తరహాలో మోసాలుకు నరశింహరావు పాల్పడినట్లు గుర్తించిన పోలిసులు.

## కుల మతాలకు అతీతంగా రంజాన్ వేడుకలు



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్**
రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక బాలాజీ కాలనీలోని ఈద్గా మైదానంలో అంగరంగ వైభవంగా ముస్లిం సోదరుల ప్రార్థనలు జరిగాయి. గత నెల రోజులుగా ముస్లిం సోదరులు ఎంతో ఉపవాసంతో ఉన్నారు. ఉపవాసం అనంతరం చివర రోజు రంజాన్ పండుగ రోజున ఉదయాన్నే కాలకృత్యాలు తీర్చుకొని వేల సంఖ్యలో ముస్లిం సోదరులు ఈద్గా మైదానానికి చేరుకున్నారు. కుల పెద్దలు ప్రార్థనలను చేసి ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ పర్వదిన ప్రత్యేకతను గురించి వివరించారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ప్రార్థనలో పాల్గొన్నారు.

మిగతా 2 లో





**బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి**

## మహాత్మా జ్యోతిరావు పూలే

**జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాల మహిళలకు చదువు ఎంతో అవసరమని గుర్తించిన గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతిరావుపూలే అని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ తెలిపారు .గురువారం ఉదయం జిల్లా బి సి కార్పొరేషన్ ఈ డి. శ్రీదేవి, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి డాక్టర్ రాజ్యలక్ష్మితో కలసి మ హత్మా జ్యోతిబా పూలే 198 వ జయంతి సందర్భంగా పట్టణం లోని పి సి ఆర్ సర్కిల్ నందు ఉన్న మహత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

మిగతా 2 లో



మొదటిపేజీతరువాయి....

## ఆదర్శ నగరంగా తిరుపతిని తీర్చిదిద్దుతా

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ళ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో తిరుపతి అభివృద్ధి గాడి తప్పిందన్నారు. మీ అందరూ సహకరిస్తే రానున్న కూటమి ప్రభుత్వంలో తిరుపతిని మరింత సుందరంగా ఆదర్శ నగరంగా చేపడతానని తెలిపారు. పొత్తుల్లో భాగంగా తిరుపతి అసెంబ్లీ స్థానాన్ని జనసేన కు కేటాయించారని, కాబట్టి గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఐదేళ్ల పాలనలో తిరుపతి కి ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వ నిధులు ఒక్క రూపాయి కూడా ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తీసుకురాలేదని ఆరోపించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కేంద్రంలో రాష్ట్రంలో ఏర్పడటం ఖాయమని ఆరణి శ్రీనివాసులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన బిజెపి నాయకులు సింగంశెట్టి సుబ్బరామయ్య వెంకటేష్, పాట కం వెంకటేష్, పెరుమాళ్ మధు, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, రాజారెడ్డి, యశోద, వరప్రసాద్, పగడాల మురళి, వాళమని, ముని రామయ్య, రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల మహిళలకు చదువు ఎంతో అవసరమని గుర్తించిన గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతిబా పూలే గారని తెలిపారు. మహాత్మ జ్యోతిబా పూలే గారు 21 సంవత్సరాల వయసులో అట్టడుగు వర్గాల బాలికల చదువు కోసం 1848 సంవత్సరం లో మొదటి సారిగా బాలికలకు పాఠశాలను ప్రారంభించడం జరిగిందన్నారు. చదువు తో నే మహిళలు ఆర్థికంగాను అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతారని, ఆరోజుల్లో బాలికలకు చదువు నేర్పడానికి ఉపాధ్యాయులు దొరకడం చాలా కష్టమ య్యింది.అందువల్ల ముందుగా భార్య కు చదువు నేర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలో బీసీలు కూడా సమాన హక్కులు కల్పించిన నాయకుడు జ్యోతిబా పూలే అని తెలిపారు. 2024 మే 13 న జరగనున్న ఎన్నికల లో కొత్తగా ఓటు హక్కు వినియోగించుకోనే యువత కులాలు, మతాలు,పార్టీలు చూడకుండా,ప్రలోభాలకి లొంగకుండా బాఆలోచించి తమ ఓటు హక్కును వినియోగించు కోవలన్నారు.అంతకు ముందు పట్టణంలోని పి సి ఆర్ సర్కిల్ నందు ఉన్న మహాత్మ జ్యోతిబా పూలే 198 వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్,జిల్లా వెనుకబడిన తరగతుల కార్పొరేషన్ ఈ డి శ్రీదేవి, సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి డాక్టర్ రాజ్యలక్ష్మితో కలసి మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# మద్యం విక్రయాలపై ఎన్నికల సంఘం కొరడా

**మందుబాబుల విలవిల... రాజకీయ పార్టీలకు చెక్.... తీరంపై ప్రత్యేక నిఘా**




గూడూరు, మేజర్‌న్యూస్...సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం నిర్ణయాలతో రాజకీయ పార్టీలు బెంబేలు పుడుతున్న సమయంలో మూలిగే నక్కపై తాటి కాయ పడ్డ చందాన మద్యం విక్రయాలపై కొరడా ఝుళిపించడం సంచలనం రేపింది. ఏప్రిల్, మే నెలల్లో మద్యం విక్రయాలు సాధారణంగా ఎక్కువగా జరుగుతుంటాయి. అయితే ఈ సారి ఎన్నికలు కూడ తోడవడంతో మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఎన్నికలు మరో నెల రోజులు ఉన్నా రాజకీయ పార్టీలు ఇప్పటి నుంచే ప్రచార పర్వం ప్రారంభించడంతో విక్రయాలు జోరుగా ఉన్నాయి. ఎన్నడూ లేని విధంగా ఎలక్షన్ కమిషన్ మద్యం విక్రయాలపై దృష్టి పెట్టడంతో రాజకీయ పార్టీలు ఒక్క సారి ఉలిక్కి పడుతున్నాయి. సాధారణంగా ఎన్నికలకు ముందు రోజు మాత్రమే విక్రయాలు నిలిపివేస్తారు. అయితే రెండు రోజులుగా మద్యం దుకాణాలను ఎప్పుడంటే అపుడు మూసి వేస్తుండడంతో మందు బాబులు అగచాట్లు పడ్డారు. మద్యం దుకాణాలతోపాటు బార్లు ప్రభుత్వ ఎలైట్ దుకాణాలు కూడ ఈ నిబంధనలకు లోబడి విక్రయాలు చేయాల్సి ఉంది. దీనిపై ఆరా తీయడంతో విషయం అవగతం మైంది. గత వారం ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వులతో అబ్కారీ శాఖ అధికారులు ప్రత్యేక నిఘాతోపాటు మద్యం సరఫరాపై నియంత్రణ విధించినట్లు తెల్సింది. ఎన్నికల సంఘం ఉత్తర్వుల మేరకు గత సంవత్సరం ఏప్రిల్, మే నెలలో జరిగిన విక్రయాలను ఆధారంగా చేసుకుని ఈ రెండు నెలలు విక్రయాలు సాగించాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు తెల్సింది. అందులో భాగంగా ఇప్పటికే ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులకు జారీ చేసిన ఉత్తర్వుల మేరకు అన్ని మద్యం డిపోలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెల్సింది. ఎన్నికల సంఘం ఇప్పటికే గత సంవత్సరం విక్రయాలు వివరాలు తీసుకున్నట్లు తెల్సింది. ఇతర శాఖల మాదిరే అబ్కారీ శాఖలోనూ అధికారులను మార్పులు చేసిన ఉన్నతాధికారులు ఎన్నికల సంఘం ఉత్తర్వుల మేరకు విక్రయాలను క్రమబద్దీకరిస్తు న్న ట్లు తెల్సింది. ఎన్నికల సంఘం సూచనల మేరకు గత సంవత్సరం ఏప్రిల్, మే నెలలో జరిగిన విక్రయాలను అనుసరించి రోజుకు సరాసరిన చేప ట్టాల్సిన విక్రయాలను సూచించినట్లు తెల్సింది. ఎన్నికల సంఘం సూచనతో మద్యం విక్రయాలు ఒక్కసారిగా పడి పోవడమే కాకుండా మద్యం ప్రియులు అగచాట్లు పడుతున్నారు. రాష్ట్ర వ్యాప్త ంగా 2900 మద్యం దుకాణాలలో విక్రయాలు భా రీగా పడి పోయినట్లు తెల్సింది. మద్యం దుకా ణాలు ఎపుడు మూసి వేస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. ఆ రోజుకు కేటాయించిన మద్యం విక్ర యాలు పూర్తి అయితే వెంటనే మూసి వేస్తున్నారు. దీనికితోడు ఒక్కొక్కరికి ఒక మద్యం సీసా మాత్రమే ఇస్తుండడంతో తీవ్ర అగచాట్లు పడుతు న్నారు. అయితే గ్రామాల్లో గొలుసు దుకాణాల ద్వారా మాత్రం పెద్ద ఎత్తున విక్రయాలు సాగుతున్నాయని ఆరో పణలు వస్తున్నాయి. ప్రభుత్వం మద్యం దుకాణాలు అయినా దుకాణాల్లోని సూపర్‌వైజర్లు, సేల్స్‌మెన్లు కుమ్మ క్కై ముందుగానే గొలుసు దుకాణాలకు సరుకు ఇచ్చేసి త్వరగా మూసేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. అసలు సమస్య రాజకీయ పార్టీలకు చుట్టు కోవడంతో నాయకులు జన సమీకరణ కోసం అవస్థలు పడుతున్నారు. ఎన్నికల సందర్భంగా మద్యం నిల్వ చేసుకునే రాజకీయ పార్టీలు ఇంకా నెల సమయం ఉందిలే అనుకుంటున్న సమయంలో ఎన్నికల సంఘం ఆదేశాలు షాక్ తగిలిందని చెప్పవచ్చు. ఇప్పటికే ప్రత్యేక బలగాలు జల్లెడ పడుతుండడం నిఘా నీడలో అన్ని ప్రధాన ప్రాంతాలు ఉండడంతో మద్యం ఎలా తీసుకురావలని నాయకులు తలలు పట్టుకుంటున్నారు. మద్యం లేకుంటే ప్రచార పర్వం రంజుగా ఉండదని దీనికితోడు కార్యకర్తల సమీకరణకు అవస్థలు పడలాల్సి వస్తుందని వాపోతున్నారు. అసలే తీవ్రమైన ఎండలకు ప్రజలు ముఖం చాటేస్తున్న సమయంలో మద్యం లేకుంటే మజా ఏముంటుందని పేర్కొంటున్నారు. గత సంవత్సరం అక్రమ మద్యం నిల్వలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక నిఘా పెడుతున్నట్లు తల్సింది. ప్రధానంగా రాష్ట్రానికి వందల కిలో మీటర్ల మేర సముద్ర తీరం ఉండడంతో ఆ దిశగా ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెల్సింది. సముద్ర మార్గంలో పెద్ద ఎత్తున మద్యం వచ్చే అవకాశం ఉందన్న నిఘా వర్గాల సమాచారం కూడ తోడవడంతో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెల్సింది. ఏది ఏమైనా ఎన్నికల సంఘం నిర్ణయంతో ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పడి పోయే ప్రమాదం ఉంది.

మొదటిపేజీతరువాయి....

## కమ్ముకొస్తున్న కాలుష్యం...



గుజరాత్ రాష్ట్రం చెందిన ఓ పారిశ్రామికవేత్త ఈ ప్రాంతంలో టైల్స్ పరిశ్రమ నిర్మాణానికి సుమారు 90 ఎకరాలు స్థలం పరిధిలో నిర్మాణపు పనులు ప్రారంభించినట్లు సమాచారం. ఈ పరిశ్రమ ఏర్పాటుకు గ్రామ పంచాయితీ తీర్మానం పొందారా, ఆ భూమి పరిశ్రమ నిర్మాణానికి కన్వర్షన్ చేయించుకున్నారా అన్న ప్రశ్న ప్రజల్లో ఉంది. అంతేకాకుండా పరిశ్రమ ఏర్పాటు కొరకు ప్రభుత్వం నుండి తీసుకోవాల్సిన అనుమతులు భారీ పరిశ్రమల అనుమతి, కాలుష్య నియంత్రణ మండలి ఆమోదం, పరిసర ప్రాంత గ్రామాల ప్రజాభిప్రాయం, జియాలజిస్ట్ శాఖ నుండి అనుమతి, సౌండ్ పొల్యూషన్ సర్టిఫికెట్, వీటన్నిటిని పొందారా ! ఇవి లేకుండానే పరపతి, పలుకుబడి తో పనులు సాగిస్తున్నారా అన్న ఆలోచనలు,ప్రశ్నలు మండల ప్రజల నుండి వినిపిస్తున్నాయి. అదే విధంగా సాధారణ వాహనాలు వెళ్లేందుకు ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణం పై భారీ నుండి అతి భారీ వాహనాలు ఈ రోడ్డుపై ప్రయాణిస్తే రోడ్డు మార్గం అస్తవ్యస్తంగా మారి రోసనూరు బంగారంపేట, మోదుగులపాలెం గ్రామాలకు వెళ్లే ప్రజలు అవస్థలు పడే పరిస్థితి కూడా వస్తుంది. అంతేకాకుండా పరిశ్రమ నిర్మాణానికి పారిశ్రామికవేత్తలు తీసుకున్న భూమిలో కొంతమేర డి కె టి ప్రభుత్వ భూములు కూడా ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పరిసర ప్రాంతంలో రిజర్వ్ ఫారెస్ట్ కూడా ఉంది. అందులో పలు జంతుజాలాలైనా జింకలు, అడవి పందులు, కుందేలు, వంటి వాటి నివాసం కూడా కరువు అవుతుంది. గతంలో ఎందరో ఈ ప్రాంతంలో కర్మాగారాలు ఏర్పాటు చేయాలని తలపెట్టిన నేలపట్టు పక్షుల కేంద్రం నిబంధనతో ఎవరు ముందుకు రాలేదని కూడా తెలుస్తోంది. ఈ పరిశ్రమ ఏర్పాటుతో సమీప గ్రామాలకు, నేలపట్టు పక్షుల కేంద్రంలో విడిది చేసే విదేశీ పక్షులు గాలిలో సంచరించి గాలి కాలుష్యంతో పలు రోగాలకు గురైన ఆశ్చర్యపోనక్కర్లేదు. ఏది ఏమైనా స్వచ్ఛమైనవాతావరణం, పచ్చని చెట్లతో కూడిన అడవులు, కాలుష్యం లేని దొరవారిసత్రం మండలం పరిధిలో పలు వాయు కాలుష్యం కలిగించే కర్మాగారాలు ఏర్పాటుతో ఆటు ప్రజలకు, ఇటు పక్షి జాతులకు స్వచ్ఛమైన వాయువు కరువయ్యే పరిస్థితి కూడా రానుంది. అదేవిధంగా టైల్స్ పరిశ్రమ నుండి వెలువడే పలు రసాయన, ద్రవ వ్యర్థాల ద్వారా కాలుష్యంతో పాటు, భూగర్భ జలాలు కూడా కలుషితబారిన పడే అవకాశాలు కూడా ఉంటాయన్నా అభిప్రాయాలను పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు అభిప్రాయాలు వెల్లడిస్తున్నారు. ఏది ఏమైనా పరిశ్రమల ఏర్పాటు నిరుద్యోగ సమస్యకు మార్గం అయినా, ప్రజారోగ్యం, పక్షుల కేంద్రం పై ప్రభావం చూపకుండా, రానున్న రోజుల్లో గాలి కాలుష్యం కారణంగా నేలపట్టు పక్షుల కేంద్రం కనుమరుగు అవకుండా ఆయా శాఖల అధికారులుపరిశీలించి,పర్యవేక్షించి నేలపట్టు పక్షుల కేంద్రానికి ముప్పు వాటిల్లకుండా తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు చేపట్టాలని కొందరు ప్రజలతోపాటు, పక్షులప్రియులువారి అభిప్రాయాలనువెల్లడిస్తున్నారు.

## కుల మతాలకు అతీతంగా రంజాన్ వేడుకలు

భారతదేశంలో పుట్టిన ప్రతి వ్యక్తి హిందువే అని సందేశాన్ని పంపారు. అంతకుముందు ముస్లిం సోదరులు ఒకరికొకరు గుండెకు హత్తుకుని ఒకరి బాధలను మరొకరు పంచుకున్నారు. ప్రతి ఏడాది వారి సంపాదించిన సంపాదనలో కొంత భాగాన్ని ముస్లిం సోదరులకు సాయం చేశారు. దేశంలో పేదవారు ఉండకూడదని సిద్ధాంతానికి ప్రతి హిందువు కట్టుబడి ఉండే విధంగా వారు ప్రార్థనలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఈద్గా మైదానానికి వివిధ పార్టీల నేతలు ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. ముస్లిం కుల పెద్దల దీవెనలు వారు అందుకొని ప్రతి ఒక్కరూ అన్నదమ్ముల కలిసి ఉండాలని ఒకరినొకరు గుండెను హత్తుకుని ప్రార్థనలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులు నేతలు కార్యకర్తలు అలాగే కాంగ్రెస్ సిపిఐ సిపిఎం వైఎస్ఆర్‌పి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ రెడ్డి తిరుపతి కార్పొరేటర్లు ఎస్ కె బాబు ఎస్ ఖాదర్ బాషా ,జనసేన అభ్యర్థి ఆరని శ్రీనివాసులు జనసేన జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బోత్ హరిప్రసాద్ తెలుగుదేశం నాయకులు కోడూరు బాలసుబ్రమణ్యం దంపూరి భాస్కర్ యాదవ్ తిరుపతి అధ్యక్షుడు చిన్నబాబు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో పని చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం దిశగా అడుగులు వేద్దాం



ఎన్నికల మానిఫెస్టో కు ఖురాన్ గా, బైబిల్ గా, భగవత్ గీత గా చూడాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తెలిపారన్నారు. రెండేళ్ల కరోనా మహమ్మారితో నష్టపోయినా ఇచ్చిన అన్ని హామీలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. కేవలం పేదరికమే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించామని టిడిపి కార్యకర్తల ఇం టికి కూడా వెళ్లి ఓట్లు అడిగే అవకాశం సిఎం జగన్ మోహన్ రెడ్డి మనకు కల్పించారన్నారు. ఇలా ంటి అవకాశం టిడిపి నాయకులు, కార్యకర్తలకు లేదన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే వెంకటే గౌడ ఇప్ప టికే రెండు సార్లు గడప గడప కార్యక్రమం చేపట్టా రన్నారు. 2014 లో అమర్నాథ రెడ్డిని మన సహ కారంతో గెలిపిస్తే తెలుగుదేశం పార్టీలోకి వెళ్లారన్నారు.రెండున్నర ఏళ్ల మంత్రిగా ఉన్న అమర్నాథ రెడ్డి పలమనేరు ను ఏమి అభివృద్ధి చేశారని ప్ర శ్నించారు.తండ్రి కొడుకులు 30 ఏళ్లు పుంగనూరును పరిపాలించారని, ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదని,టిడిపి గాలి ఉందిని కాలం గడిపేశారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మోసం చేసి వెళ్లి టిడిపిలో మంత్రి అయిన అమర్నాథ రెడ్డికి మరోసారి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. సిఎం వైఎస్ జగన్ ఒక ఐకాన్ లీడర్ అని,మరో ఐదేళ్లు వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉంటే, మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. గ్రామ స్థాయిలో ప్రతిఒక్కరూ మెజారిటీ సాధనకు కృషి చేయాలని, ప్రతి గ్రామంలో డబుల్ మెజారిటీ సాధించి మళ్ళీ వైసిపి జెండా ఎగురవేయాలని, అమర్నాథ్ రెడ్డిని ఓడించి ఆయనకు ఇదే చివరి ఎన్నిక గా మార్చాలని పిలుపునిచ్చారు. పట్టుదలతో పని చేసి శాసనసభ్యుడిగా వెంకటే గౌడను, ఎంపిగా రెడ్డప్పను గెలిపించాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కోరారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, చిత్తూరు ఎంపి ఎన్. రెడ్డప్ప, పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

**అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే టిటిడి ఛైర్మన్ భూమన...**

**బలహీన వర్గాల అభ్యున్నతకు జీవితం అంకితం చేసిన మహనీయుడు పూలే ... జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**సమాజంలోని అసమానతలను సహన ఉద్యమంతో వాటి నిర్మూలనకు నిరంతరం కృషి చేసి గాన సరాలకు జ్యోతిరావ్ పూలే ఒక కరదీపికగా నిలిచి నమ సమాజ స్థాపనను ఆకాంక్షించి గొప్ప సమాజ సంస్కర్త టీ ఛైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి కొనియాడారు. బీసీ సంఘర్షణ సమితి అధ్వర్యంలో గురువారం మహాత్మా జ్యోతిరావ్ పూలే 197 జయంతి వేడుకలు తిరుపతి బాలాజీ కాలనీ లోని పూలే విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, డెప్యూటీ మేయర్, ఎమ్మెలే అభ్యర్థి భూమన అభినయరెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం జ్యోతిరావ్ పూలే తో విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్ మాట్లాడుతూ ఏళ్లకు తరబడి కుల వ్యవస్థతో కూనరిల్లి పోయిన భారతావనికి జాగృతిగా ఆవిష్కరించిన మహనీయుడు పూరే అని తెలిపారు. ఆధునిక భారత నిర్మాతలైన నిమ్న కులాలపై ఆగ్ర కులాలు చేస్తున్న దాష్టీకానికి వ్యతిరేకంగా వెలుగు రవ్వరూపంలో నిలిచి బలహీనవర్గాల ఆశాజ్యోతిగా నలిచారని తెలిపారు. తరతరాల దోపిడీకి వ్యతిరేకంగా అందరినీ ఏకం చేసి చేసిన పోరాటాల కారణంగానే దేశంలో వెనుకబడ్డ కులాలకు ఒక పెద్ద గొంతుక వచ్చిందన్నారు. నవతరానికి స్ఫూర్తి ప్రధాత అయితన పూలే అని, ఆయన ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర, ఆర్డీవో పెంచల కిషోర్, బీసీ వెలేర్ జిల్లా అధికారి భాస్కర్ రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారి చెన్నయ్య హాజరై జ్యోతిరావ్ పూలే విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

**బలహీన వర్గాల అభ్యున్నతకు అంకితం చేసిన మహనీయుడు పూలే : ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి..**



బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివా సులు అన్నారు. పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. బాలాజీ కాలనీ లోని మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలతో పాటు బిజెపి జనసేన నేతలు పాల్గొన్నారు. సామాజిక కట్టుబాట్లకు వ్యతిరేకంగా గొంతు విప్పి చివరి వరకు నిలబడిన సంఘుసంస్కర్త మహాత్మా పూలే అని చెప్పారు. విద్య మహిళల హక్కులకు సంబంధించి ఆయన చేసిన కృషి ఎనలేనిదని తెలిపారు. రాష్ట్రంలో ఈ ఐదేళ్లలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని విమర్శించారు. బీసీ కార్పొరేషన్లను విడగొట్టి కూర్చునేందుకు కుర్చీ కూడా ఇవ్వని నాయకుడు సీఎం జగన్మోహన్ రెడ్డిని ఆయన ఆరోపించారు. కేంద్రంలో రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వంలో ఏర్పాటు ఖాయమని ఆయన దీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నేతలు నరసింహులు యాదవ్, కోడూరు బాలసుబ్రహ్మణ్యం, ఆర్ సి మునికృష్ణ, చినబాబు, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, జిల్లా కార్యదర్శి ఆనంద్ గౌడ్, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, బిజేపీ నాయకులు పొనగంటి భాస్కర్, వరప్రసాద్, మునిసుబ్రమణ్యం పాల్గొన్నారు.

**టిటిడి ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో..**



టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చీర్ల కిరణ్ ఆధ్వర్యంలోపులే 197వ జయంతి సంద ర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. భారతీయ సామాజిక కార్యకర్త, మేధావి, సామాజిక సంస్కర్త, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీ యులు మహాత్మ జ్యోతిభా పూలే అని ఎంప్లాయిస్ బ్యాంకు, ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షులు సునీల్ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, కోశాధికారి రేఖ, సభ్యులు మణికంఠ, ధరణి కుమార్, విశ్వనాధం, సింగర బాబు, తేజేశ్వర్ రెడ్డి, అంకయ్య పాల్గొన్నారు.

**పలు రాజకీయ ప్రజా సంఘాల నేతలు నివాళి...**



జ్యోతి రావ్ పూలే 197వ జయంతిని పురస్కరించుకొని బీసీ, ఎస్టీ, ఎస్సీ సంఘాల నేతలతో పాటు కూటమి అభ్యర్థి ఆరని శ్రీనివానులు, సీపీఐ, సీపీఎం, వన్నెకుల క్షత్రియ, కుమ్మరి, రజక, టీడీపీ, జనసేన, బీజేపీ రాజకీయ పార్టీ నేతలు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పూలే కృషిని కొనియాడారు. రాయలసీను రంగస్థలి ఆధ్వర్యంలో పూలేకి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గుండాల గోపినాథ్ రెడ్డి, కస్పా పద్మనాభం, శాంబోల హరినాథ్, సుబ్రమణ్యంరెడ్డిం, చంద్రబాబు యాదవ్, సుబ్బు యాదవ్, బీసీ సంఘర్షణ సమితి నేతలు



బుసగాని లక్ష్మయ్య, అక్కినపల్లి లక్ష్మయ్య, అశోక్ సమ్రాట్ యాదవ్, కట్టమంచి చంద్రబాబు, గుండ్లూరు వెంకటరమణ, డాక్టర్ మస్తానమ్మ, సాకం ప్రభాకర్, కేశవులు పూలేని పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆర్పీఐ రాష్ట్ర అధ్యక్షుడు పి.అంజయ్య, ఎ. సుబ్రమణ్యం, సీసీఐ నేతలు రామానాయుడు, రాధాక్రిష్ణ, బాల, నాగరాజు, రామకృష్ణ, చంద్రశేఖర్రెడ్డి, సీపీఎం నేతలు వి.నాగరాజు, కందారపు మురళి, జయచంద్ర, సాయిలక్ష్మి, లు లువురు ప్రజా సంఘాల నేతలు పూలేకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## జ్యోతి రావు పూలే సేవలు చిరస్మరణీయం



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:**అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా రావు పూలే సేవలు చిరస్మరణీయం అని చిత్తూరు ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, గురజాల జగన్మోహన్, టిడిపి జిల్లా అధ్యక్షుడు సి అర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే ఏ ఎస్ మనోహర్ లు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మహాత్మా జ్యోతిబా రావు పూలే 198వ జయంతి సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి, స్థానిక పీసిఆర్ కూడలిలో ఉన్న మహాత్మా జ్యోతిబా రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంలో కీలక పాత్ర పోషించిందని, తన కుటుంబాన్ని సైతం బడుగు వర్గాల అభ్యున్నతికి త్యాగం చేసిన ఘనత జ్యోతిబా రావు పూలేకే దక్కుతుందన్నారు. అదే స్ఫూర్తితో స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి బీసీల సంక్షేమానికి పెద్దపీట వేశారని, తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు రిజర్వేషన్లు, చట్ట సభల్లో సముచిత స్థానం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు వి సురేంద్ర కుమార్, గురజాల మహాదేవ సందీప్, కార్యాలయ సమన్వయ కార్యదర్శి మోహన్ రాజ్, మాజీ మేయర్ కటారి హేమలత, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, నేతలు శంకర్, ఈశ్వర్, శ్రీధర్ యాదవ్, తారక, జాఫర్, అత్తూ బాయ్ తదితరులు పాల్గొన్నారు

## త్యాగానికి దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగ



**కార్వేటినగరం, మేజర్ న్యూస్**:కార్వేటినగరం మండల కేంద్రంలో ఉన్న మసీదులో గురువారం వైభవంగా రంజాన్ వేడుకలు నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మాత పెద్ద ఇమామ్ సబ్ రంజాన్ యొక్క విశిష్టత వివరించారు. క్రమశిక్షణకు దాతృత్వం ధార్మిక చింతలతో చేపట్టిన నెల రోజులు ఉపవాస దీక్షలు. నెలవంక దర్శన అత్యంత భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగ విశిష్టతను ముస్లిం సోదరులకు వివరించారు. అమావాస్య మూడవ రోజు నల్ల వంక దర్శించుకున్న పండు గను జరుపుకుంటారు. ముస్లిం కమిటీ అధ్యక్షులు హమీద్ ఖాన్ ముస్లింలకు హిందువులకు దుస్తులు పంపిణీ చేశారు. పంచాయతీ సిబ్బంది మసీద చుట్టూ సున్నం వారి శుద్ధి పనులు నిర్వహించారు. మసీదు చుట్టూ విద్యుత్ పలకను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా పండ్లు పంపిణీ



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:**పవిత్ర రంజాన్ పండుగ పురస్కరించుకుని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం తొట్టంబేడు మండలం బీడీ కాలనీ, ఈదులగుంటలో నివాసం ఉండే సుమారు 70 కుటుంబాల ముస్లింలకు చికెన్, గుడ్లు, పండ్లు వంటి సరుకులు అందజేశారు. ముస్లింలు అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతియేటా కలవగుంట భరత్ రెడ్డి రంజాన్ పండుగ రోజున తమను ఆదుకుంటున్నాడని ఈ సందర్భంగా బీడీకాలనీ, ఈదులగుంట ముస్లింలు తెలియజేశారు. ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కలవగుంట భరత్ రెడ్డి, ఆయన కుటుంబం చల్లగా ఉండాలని అల్లాని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మెహర్, ధన, ఎన్సీఆర్సీ రాష్ట్ర కో-ఆర్డినేటరు బాలాజీరెడ్డి, వంశీ, మునిరెడ్డి, లితేష్, మోతీష్, రవి, శ్రావణ్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి చిత్రపటాన్ని సన్నిధి వీధుల్లో ఊరేగించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు అధ్యక్ష సంఖ్యలో పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ఆశయాలు, సిద్ధాంతలు ఆచరించాలి



**పూలే జయంతి కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**స్వర్గీయ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని శ్రీకాళహస్తి ముదిరాజ్ సంఘం ఘనంగా

**ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వై రమణయ్య**

నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వై వి రమణయ్య ముదిరాజ్ శ్రీకాళహస్తి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గొప్ప మానవతావాది సంఘ సంస్కర్త అయినటువంటి ఆ మహానుభావుడు జన్మదినం మహోత్సవంను మనమందరం కలిసి జరుపుకోవడం శుభదాయకమని, ఆయన చేసిన సేవలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వై వి రమణయ్య ముదిరాజ్ అధ్యక్షులు, అల్లిపూడి వెంకటేశ్వర్లు ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి, ఆకుల గురుమూర్తి యూత్ అధ్యక్షులు, రాయలపేట సుబ్రహ్మణ్యం ముదిరాజ్ ప్రచార కార్యదర్శి, గుమ్మడి రాజేంద్ర ముదిరాజ్ గౌరవ అధ్యక్షులు, దయాకర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన 'డాలర్స్' దివాకర్ రెడ్డి



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న చంద్రబాబునాయుడు

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో తిరుపతికి చెందిన ప్రముఖ రియాల్టర్ డాలర్స్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ డాక్టర్ సి. దివాకర్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు. గు రువారం నిడదవోలు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో ఉన్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు డాలర్స్ దివాకర్ రెడ్డిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా వేశారు. చిత్తూరు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా టిడిపి, కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని చంద్రబాబు డాలర్స్ దివాకర్ రెడ్డి కి సూ చించారు. డాలర్స్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ డాక్టర్ సి దివాకర్ రెడ్డి గత రెండు దశాబ్దాలుగా రియల్ ఎస్టేట్ రంగ ంలో రాణిస్తూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని వ ర్గాల ప్రజల మన్ననలను పొందుతూ వస్తున్నారు. దివాకర్ రెడ్డి తన రియల్ ఎస్టేట్ కంపెనీ 'డా లర్స్' పేరుని ఇంటిపేరుగా తిరుపతి జిల్లా ప్రజల నానుడిగా మారింది. ఈయన కు ప్రధానంగా చంద్రగిరి, శ్రీకాళహస్తి, తిరుపతి నియోజకవ రా ్గలలో యువత ఫాలోయింగ్ ఎక్కువగా ఉంది. అ ంతేకాకుండా దేవాలయాల నిర్మాణాలకు, గ్రా మాలలో జాతర్ల నిర్వహణకు తమ వంతు ఆర్థిక సాయం చేస్తూవచ్చారు. తిరుపతి జిల్లాలో యువ తకు చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహిస్తూ వారికి కావలసిన మౌలిక సదుపాయాలను కల్పిస్తుండటంతో యువత గుండెల్లో సముచిత స్థానం సంపాదిం చుకో గలిగారు. అలాగే గత ఏడాది గతంలో ఎవరు చేయని విధంగా పోలీసు కుటుంబాలకు చెందిన పిల్లలు పది ,ఇంటర్, ఆపై చదువులలో అత్యధిక మార్కులు సాధి ంచిన వారిని ప్రోత్సహించేందుకు పెద్ద ఎత్తున కార్యక్ర మాన్ని ఏర్పాటు చేసి నగదు రూపంలో ప్రోత్సాహక స్కాలర్షిప్‌లను ఇవ్వడం జరిగింది. టిడిపిలో చేరిన సందర్భ ంగా డాలర్స్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ డాక్టర్ సి దివాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ విధివిధానాలు, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ల నాయకత్వంలో పనిచేయాలని ఆలోచనతో చేరడం జరిగిందన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికలలో తిరుపతి జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపుతో పాటు బిజెపి జనసేన టిడిపి కూటమి అభ్యర్థుల విజయానికి శక్తివంచన లేకుండా పని చేస్తానని చెప్పారు. టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చేలా చేయడమే లక్ష్యం అని, చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయడమే తన ధ్యేయమని దివాకర్ రెడ్డి మీడియాకు తెలిపారు. డాలర్స్ దివాకర్ రెడ్డి తో పాటు పలువురు యువత చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని, టిడిపి రాష్ట్ర నేత వలపుల దశరథ నాయుడు, చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులు సుఖశాంతులతో ఉండాలి

### ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్



గురుజాలను సన్మానిస్తున్న దృశ్యం

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** సోదరులు ఎల్లప్పుడూ సుఖశాంతులతో ఉండాలని గురువారం పవిత్ర రంజాన్ పర్వదినం పురస్కరించుకుని చిత్తూరు నగరంలోని గూలింగ్స్ పేట మక్కా మసీదు, గిరింపేట ఈద్గాలలో ముస్లీం మైనారిటీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో చిత్తూరు అసెంబ్లీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. ముస్లిం మైనారిటీ సోదరులతో ఆత్మీయ అలింగణం చేసుకొని పవిత్ర రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. మక్కా మసీదు, ఈద్గాలో గురజాల జగన్మోహన్ కు ముస్లిం మైనారిటీ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, కాకూరు బాలాజి, మైనారిటీ నేతలు ఫైరోజ్, అత్తు బాయ్, ఎ ఆన్సర్, నవాజ్, జాఫర్, ఎస్ ఆన్సర్, ఎస్ ఆరిఫ్, అబ్దుల్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

### ఎపిఎస్ పిడిసిఎల్ డైరెక్టర్ ఎన్వీఎస్ సుబ్బరాజు



నివాళులు అర్పిస్తున్న ఎన్వీఎస్ సుబ్బరాజు తదితరులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేటి సమాజంలోని ప్రతి ఒక్కరూ మహాత్మా జ్యోతి రావు పూలే ఆశయాల సాధనకు కృషి చేయాలని ఎపిఎస్పీడీసీఎల్ డైరెక్టర్ (టెక్నికల్, హెచ్ఆర్ డి) ఎనివిఎస్ సుబ్బరాజు కోరారు. ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో గురువారం పూలే జయ ంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సుబ్బరాజు మాట్లాడుతూ సమాజంలో కులవివక్ష, అసమానతల నిర్మూలనకు పూలే కృషి చేశారని వివరించారు. భారతదేశంలో ప్రముఖ సంఘ సంస్కర్తలలో ఒకరిగా ఆయన గుర్తింపు పొందారన్నారు. సంస్థ ఉద్యోగులందరూ మహనీయుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్పిడిసిఎల్ చీఫ్ జనరల్ మేనేజర్లు వై. లక్ష్మీ నరసయ్య, కె. గురవయ్య, జనరల్ మేనేజర్లు చంద్రశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రావు, గోపాల కృష్ణ, సురేంద్ర రావు, బిసి ఎంప్లాయిస్ అసోసియేన్ నాయకులు చలపతి పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే ఆశయాలను నెరవేరుద్దాం

### వడ్లతాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను నెరవేరుద్దామని ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి అన్నారు. జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను గురువారం శ్రీకాళహస్తి మండలం టీఎంవీకండ్రిగలో నిర్వహించారు. ఇందులో భాగంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అభిమానులకు పండ్లు, మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా వడ్ల తాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలేను ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని యువతకు పిలుపునిచ్చారు. వెనుకబడిన వర్గాలకు నిజమైన స్వాతంత్ర్యం రావాలంటే రాజ్యాధికారం దక్కాలన్నారు. రాబోయే రోజుల్లో అన్ని రాజకీయ పార్టీల వారు బీసీలకు మంచి ప్రాధాన్యత ఇవ్వాలని బాలాజీ ప్రసాద్ రెడ్డి కోరారు. రాజకీయ పార్టీలపై ఒత్తిడి తేవడానికి బీసీలు అందరూ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిరామిరెడ్డి, శ్రీనివాసులు, దొరబాబు, గోవర్ధనరెడ్డి, శంకర్, వెంకటరెడ్డి, పలువురు బీసీ నేతలు పాల్గొన్నారు.

## ఓడినా... గెలిచినా మీతోనే ఉన్నా...ఆదరించండి

### మాజీ మంత్రి అమరనాథ రెడ్డి



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** 50 ఏళ్లుగా రాజకీయంలో ఓడినా... గెలిచినా మీతోనే ఉన్నాం...మా తండ్రి ఎంపీగా ఢిల్లీ స్థాయి రాజకీయాలను కూడా కెలవాతి నుంచే నడిపడం జరిగింది కావున నన్ను ఆదరించండని మాజీ మంత్రి అమరనాథ రెడ్డి అన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా గురువారం పెద్దపంజాణి మండలం తుర్లపల్లి పం చాయతీ మల్లసముద్రం, వీరప్పల్లి పంచాయతీలోని మంగప్పల్లి, వీరప్పల్లి, కొత్త వీరప్పల్లి గ్రామాలలో ఆయన పర్యటించారు. రంజాన్ పండగ సందర్భంగా మల్ల సముద్రం గ్రామంలోని మైనారిటీ సోదరులను ఆయన కలసి పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక గ్రామంలోని సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తామన్నారు. అనంతరం వీరప్పల్లిలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రశంగించారు. 50 ఏళ్లుగా రాజకీయంలో ఓడినా... గెలిచినా మీతోనే ఉ న్నామని, నా తండ్రి ఎంపీగా ఢిల్లీ స్థాయి రాజకీయా లను కూడా కెలవాతి నుంచే నడిపడం జరిగింద న్నారు. రాజకీయాలు శాశ్వతం కాదని ,మన కున్న సంబందాలే శాశ్వతమని గుర్తుపెట్టు కోవన్నారు. కాలచక్రం తిరుగుతూ ఉ ంటుందని, సమయం ఎప్పుడు ఒక్కరికే ఉండదనీ ,ఎప్పుడు ఎవరికీ హాని చే యని వారిగా మమ్మల్ని గుర్తించుకోండన్నారు. ఏదైనా హాని తల పెడితే కచ్చితంగా సమయం వచ్చినప్పుడు సరిగ్గా సమాధానం చెప్తామన్నారు. టీడీపీ అధి కారం లోకి వస్తే వాలంటీర్లను కొనసాగించి 10వేలు ఇవ్వ డం జరుగుతుందన్నారు .వాలంటీర్లను రాజీ నామా చే యించి నీచ రాజకీయాలకు వాడుకోవడం పొరపాట ని,రాజకీయలకు వాలంటీర్ వ్యవస్థకు ఎటువంటి సం బంధం లేదని, వాలంటీర్ సేవా భావ ంతో పనిచేసే వ్యవస్థ అని ఆయన పేర్కొన్నారు. ఆ వ్య వస్థను రాజకీ యలకు వాడుకొనే నీచ పరిస్థితిలో ప్ర స్తుత ప్రభుత్వం ఉందన్నారు. ఏ వాలంటీర్ భయప డవలసిన పనిలేదనీ,చంద్రబాబు అధికారంలోకొస్తే వారి వేతనం పెరగడంతో పాటు భద్రత కూడా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయ కులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బలహీన వర్గాలకు బాసటగా నిలిచిన జ్యోతిరావు పూలే చిరస్మరణీయుడు



నివాళులు అర్పిస్తున్న గురుజాల,దగ్గుమళ్ళ తదితరులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** బడుగు బలహీనర్గాలకు బాసటగా నిలిచిన ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబా రావు పూలే అని చిత్తూరు ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, గురజాల జగన్మోహన్, టిడిపి జిల్లా అధ్యక్షుడు సి అర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొంబాబు, మాజీ ఎమ్మెల్యే ఏ ఎస్ మనోహర్ లు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మహాత్మా జ్యోతిబా రావు పూలే 198వ జయంతి సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి, స్థానిక పీసిఆర్ కూడలిలో ఉన్న మహాత్మా జ్యోతిబా రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంలో కీలక పాత్ర పోషించిందని, తన కుటుంబాన్ని సైతం బడుగు వర్గాల అభ్యున్నతికి త్యాగం చేసిన ఘనత జ్యోతిబా రావు పూలేకే దక్కుతుందన్నారు. అదే స్ఫూర్తితో స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి బీసీల సంక్షేమానికి పెద్దపీట వేశారని, తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు రిజర్వేషన్లు, చట్ట సభల్లో సముచిత స్థానం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు వి సురేంద్ర కుమార్, గురజాల మహాదేవ సందీప్, కార్యాలయ సమన్వయ కార్యదర్శి మోహన్ రాజ్, మాజీ మేయర్ కటారి హేమలత, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, నేతలు శంకర్, ఈశ్వర్, శ్రీధర్ యాదవ్, తారక, జాఫర్, అత్తూ బాయ్ పాల్గొన్నారు.

## రంజాన్ పండగ శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ముస్లిం ప్రజలు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు .గురువారం ఉద యం మహాత్మా జ్యోతి బా పూలే 198 వ జయంతి స ందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న అన ంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పవిత్రమైన రం జాన్ మాసం లో నెల రోజు భక్తి శ్రద్ధలతో ఉపవా సం ఉండి రంజాన్ పండుగను జరుపు కుంటున్న ముస్లిం ప్రజలు వారి కుటుంబ సభ్యుల కు అన్ని విధాలుగా మంచి జరగాలని కోరుకుంటూ ఈ సందర్భంగా ముస్లింలందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మైనార్టీలకు రంజాన్ శుభాకాంక్షలు

### టీడీపీ అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పవిత్ర రంజాన్ పండగ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి ఈద్గాలకు వెళ్లి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నాకు ముస్తఫా అనే స్నేహితుడు ఉన్నారు అతను తీసుకువచ్చే బిర్యానీ అంటే చాలా ఇష్టం అలానే ముస్తఫాకి పెరుగన్నం, పులిహోర అంటే చాలా ఇష్టం అని హిందూ ముస్లిం అందరూ ఒకటే అని ఒక కుటుంబం అని తెలిపారు. అందరూ ఆ అల్లహ్ దయతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.



ప్రార్థనలు చేస్తున్న బొజ్జల సుధీర్ రెడ్డి

# "అణగారిన వర్గాల ఆరాధ్యుడు" జ్యోతిరావు పూలే

## - జిల్లా టిడిపి అధ్యక్షులు సిఆర్ రాజన్



**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** అణ గారిన వర్గాల ఆరాధ్యుడు గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షులు సిఆర్ రాజన్ తెలిపారు. గురువారం చిత్తూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతిని పుర స్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సి ఆర్ రాజన్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడిన మహా వ్యక్తి జ్యోతిరావు పూలే అని తెలిపారు. జ్యోతిరావు పూలే నీ ఆదర్శంగా తీసుకుని టిడిపి అధ్యక్షులు చంద్రబాబు నాయుడు బీసీలకు కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవే శపెట్టారన్నారు. బీసీలను సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధిలోకి తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ కె దక్కింది అన్నారు. చిత్తూరు పార్లమెంటు ఉమ్మడి అభ్యర్థి దగ్గు మళ్ళ ప్రసా దరావు మాట్లాడుతూ సంఘసంస్కర్త ,కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వం కోసం పాటుబడిన మహా వ్యక్తి జ్యోతిరావు పూలే అని చెప్పారు. జ్యోతిరావు పూలే వ్యక్తి కాదు మహాశక్తిని తెలిపారు. నేడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబునాయుడు బీసీల అభివృద్ధికి కట్టుబడి వారి అభ్యున్నతి కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. నేటితరం జ్యోతిరావు పూలేని ఆదర్శ తీసుకోవా లని పిలుపునిచ్చారు. చిత్తూర్ అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ బీసీలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్తని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, మాజీ మేయర్ కటారి హేమలత , జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, గురజాల సందీప్, సురేంద్ర కుమార్, మోహన్ రాజ్, కాజూరు బాలాజీ, స్వామి సందీప్ ,రాజురు బాలాజీ, శంకర్, శ్రీధర్‌యాదవ్, కృష్ణమూర్తి, మేషాక్, అశోక్,యువరాజ్, విజయ్ కుమార్, శివ, తారక్, మౌళి బీసీ సంఘ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటింటికీ ప్రచారం



**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం లో కీరమంద సచివాలయ పరిధిలో వేపనప ల్లిలో పూతలపట్టు శాసనసభ అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్. జగనన్న సంక్షేమ పథకాలు నవరత్నాలు భాగంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయా.లేదా అని అడిగి తెలు సుకున్నారు. రాబోయే రోజుల్లో పెన్షన్ కార్యక్ర మాన్ని కూడా ప్రభుత్వం రాగానే పెంచే ఆలోచ నలు ఉన్నారని జగన్మోహన్ రెడ్డి చెప్పిన విష యం అందరికీ తెలిసిన విషయమేమని సునీల్ కుమార్ తెలిపారు పేదవారి దృష్టిలో ఉంచుకొని మరిన్ని పథకాలు అందేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి త్వరలో మెయిన్ పోస్ట్ విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహా మండలిమండల కన్వీనర్ రామచంద్ర రెడ్డి, రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్ రాజా, ఎంపీపీ అమరావతి సింగల్ విండో చైర్మన్ దత్తాత్రేయ రెడ్డి జిల్లా ఎస్సీ సెల్. సెక్రటరీ జయశంకర్.జిల్లా యువత ఉపాధ్యక్షులు కొత్తపల్లి మహేంద్ర బిసి నాయకులు దొరస్వామి సర్పంచ్ సుబ్రహ్మణ్యం నరసింహ. సర్పంచ్ రాజా, సాంబయ్య. సెందిలి ఎంపీటీసీ రవి, వైసీపీ నాయకులు. కురప కార్పొరేషన్ డైరెక్టర్ అమర్నాథ్ ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్లప్ప సర్పంచ్ శ్రీనివాసులు సోషల్ మీడియా రెడ్డప్ప. స్టూడెంట్లు విభాగ నాయకుడు శైలేష్ బాబు బండ్ల దొడ్డి సురేష్. వేపనపల్లి నాయకులు సుధాకర్ త్యాగరాజులు బంగారుపాలెం ఎక్స్ వైస్.సర్పంచ్ రఘు. తగ్గు వారి పల్లి.రఘుపతి రాజు, అశోక్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీరాలంటే చంద్రబాబును సీఎం చేయాలి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీరాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబును చేస్తే సమస్త తీరుతాయని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్ అన్నారు. కార్వేటి నగరం మండలం ఆలతూరు పంచాయతీలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ , సూపర్ సిక్స్ పథకాలపై, సంబంధించి కరపత్రాలు ప్రతి ఇంటికి పంపించేశారు ప్రతి ఇంటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నదులు అభివృద్ధి చెందాలంటే



చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలి, రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే నిరుద్యోగులందరికీ ఉపాధి కల్పన, నిరుద్యోగ భృతి, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, విద్యార్థుల చదువుల కోసం 15 వేల రూపాయలు నగదు, రైతులకు 20,000, రాజధాని ఏర్పాటు చేయడం వంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు, బీసీలకు 4000 పెన్షన్లు, వికలాంగులకు 6000 పెంచులు ఇవ్వడం, అనంతరం ప్రతి గ్రామంలో ఆయనకు అపూర్వ స్వాగతం పలికి మంగళ హారతులు నీరాజనాలు పలికారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ పరిశీలకులు రవి ప్రకాష్, జనసేన పార్టీని నియోజకవర్గ బదులు యుగంధర్ మండల పార్టీ అధ్యక్షులు చంగల్రాయ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, రాష్ట్ర రైతు కార్యనిర్వ కార్యదర్శి మాదిరాజు జనార్ధన్ రాజు, చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గం జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వరరాజు, ఎస్సీ సెల్ నాయకుడు దామోదరం. నాయకులు మోహన, అమ్ములు, ప్రకాష్, దయ, పరంధాం ,భీమయ్య, గంగాధరం, భాస్కర్, ముకుందా, ప్రసాద్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ ,జ్యోతి, మూడు పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బీసీలు కలిసికట్టుగా పని చేయాలి : వేలూరు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మండలంలోని బీసీలందరూ కలసికట్టుగా పనిచేయాలని జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణారెడ్డి తెలిపారు. మండలంలోని తాల్వా యిపాడు గ్రామపంచాయతీ నందు స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ గంగా బత్తిన శ్రీనివాసులు నివాసం నందు జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు వేలూరి మురళీకృష్ణ రెడ్డి మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, బిజెపి, జనసేన పార్టీ ఉమ్మడి శాసనసభ అభ్యర్థి నెలవల విజయ్ శ్రీని రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు వివరించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కందమూడి శివకుమార్, సీనియర్ నాయకులు పేరం మధు నాయుడు, పేరం రమేష్ నాయుడు, పాలచురు సుబ్బరామయ్య, దామెర ప్రసాద్ నాయుడు, మస్తాన్ రెడ్డి, స్థానిక నాయకులు గంగాబత్తిన రామకృష్ణయ్య, కిలారి గోపి, నాయకులు వెంకటసుబ్బయ్య, మారాబత్తిన గురవయ్య, కె.వి నాయుడు, సిద్ధల నాయుడు,కుక్కా బాలరాజు, మండల ఐ టీడీపీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నగరి మండలంలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు

## - అందరికీ అండగా ఉంటాం అంటున్న గాలి భాను ప్రకాష్



నగరిలో వైసీపీ నుంచి టీడీపీలో చేరుతున్న నాయకులను ఆహ్వానిస్తున్న భానుప్రకాష్

**పుత్తూరు, మేజర్ న్యూస్:** నగరి నియోజకవర్గంలో వైసిపి నుంచి టిడిపిలోకి భారీగా చేరికలు మొదలయ్యాయి. ఈ సందర్భంగా వైసీపీ నుంచి వీడి తెలుగుదేశం పార్టీలోకి వస్తున్న నాయకులకు కార్యకర్తలకు గాలి భాను ప్రకాష్ పార్టీ కండువాలను కప్పి ఆహ్వానిస్తు న్నారు ఇందులో భాగంగానే నగరి రూరల్ పరిధిలోని కృష్ణా రామాపురంలో వైసీపీ నాయకుడు భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తన అనుచరులతో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అంతేకాకుండా నగరి మున్సిపల్ పరిధిలోని నెత్తం కంద్రికకు చెందిన సుమారు 120 మంది వైసీపీ నాయకులు కార్యకర్తలు టిడిపి అభ్యర్థి కాలి భను ప్రకాష్ సమక్షంలో పార్టీ అడ్డువాలను కప్పుకొని పార్టీలో చేరారు. అనంతరం భాను ప్రకాష్ తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొని సంక్షేమం జరగాలంటే రాష్ట్రంలో చంద్రబాబుతో పాటు నగరి నియోజకవర్గంలో గాలి భాను ప్రకాష్ ను ఎమ్మెల్యేగా తీసుకురావాలని వారు తెలిపారు. ఇందుకు ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్తలు ఈ 32 రోజులు కష్టపడి పనిచేసి భానును ఎమ్మెల్యేగా చూడాలని వారు తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నో అరాచకాలు అన్యాయాలు జరుగుతున్నాయని వీటన్నిటికీ స్వస్తి పలకాలంటే గాలి భాను ప్రకాష్ ఎమ్మెల్యేగా మన నగరి లో గెలుపొందాలని వారు ప్రచారంలో ప్రజలను అభ్యర్థించారు. ఎందుకు బిజెపి జనసేన టిడిపి నాయకులు కలిసికట్టుగా ముందుకెళ్లి ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని వారు సూచించారు. తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అక్రమ మద్యం స్వాధీనం : సెబ్ సిఐ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇతర ప్రాంతాల నుంచి అక్రమంగా మధ్యాన్ని దిగుమతి చేసుకొని విక్రయిస్తున్న కృష్ణమూర్తిని అరెస్టు చేసి అతని వద్ద హర్యానా రాష్ట్రానికి చెందిన 25 మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సిఐ సిహెచ్ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం స్వాధీనం చేసుకున్న అక్రమమద్యాన్ని మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్, జిల్లా సెబ్ అదనపు ఎస్పి సూచనలతో రహస్య సమాచారం మేరకు సెబ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొర్రగుంట మారుతినగర్ లో కృష్ణమూర్తి నివాసం పై దాడి చేసి 25 మద్యం బాటల్లో స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. స్వాధీనం చేసుకున్న మద్యం విలువ .15, 750గా ఉంటుందన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ దాడులలో సెబ్ ఎస్సై స్వామి నాథన్, సిబ్బంది రామచంద్ర, మనోహర్, వినోద్, చిరంజీవి, శివ, స్వాతి పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా తిరుపతిలోని స్థానిక బాలాజీ కూడలి నందు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ నివాళి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ సాధికారత రాష్ట్ర కమిటీ మెంబర్ సత్తు మధుసూదన్ యాదవ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు హిమ్మత్ పాల్గొని ఘన నివాళి అర్పించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషకరమని చెప్పారు ఆయన సమాజంలోని అణగారిన వర్గాల ప్రజల కోసం వారి విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన మహెూన్నత మైన గొప్ప సంఘ సంస్కర్తని కొనియాడారు ఈ సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించడం సంతోష్ దాయకమని తెలిపారు తెలుగుదేశం పార్టీ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం కృషి చేసే పార్టీ అని బడుగుల అభివృద్ధికి నాటి ఎన్టీఆర్ నుంచి నేటి నారా చంద్రబాబు నాయుడు వరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావడం జరిగిందని తెలిపారు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలు సాధించే దిశగా ప్రజలందరూ సార్వత్రిక ఎన్నికలలో కూటమి అభ్యర్థులను గెలిపించి నారా చంద్రబాబునాయుడు ని ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి నీ చేసుకోవలసిందిగా ప్రజలందరినీ కోరుతున్నామని తెలిపారు ఈ జ్యోతిరావు పూలే విగ్రహ నివాళి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు లోకనాథం యాదవ్ ముని యాదవ్ బాలరాజులు నాదెండ్ల ప్రసాద్ తేజ చంద్ర జనసేన నాయకులు పాల్గొన్నారు.



## జమియా మసీదులో దర్గాలో ప్రార్థనలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం పట్టణంలో జామియా మసీదు నందు రంజాన్ సందర్భంగా ఈరోజు నమాజ్ చేసి తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అలాగే ఎం.పి.గా దగ్గుమళ్ళ ప్రసాద్ రావు ,గంగాధర నెల్లూరు నియోజక వర్గం ఎం.ఎల్.ఏ. గా డాక్టర్ థామస్ ఘన విజయం సాధించాలని ముస్లిం మైనారిటీ నాయకులు అల్లాహ్ వద్ద ప్రత్యేక దువా చేసి ప్రార్థన చేయడం జరిగింది. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు నౌషాద్,మహమ్మద్ అలీ, రహంతుల్ల ఖాన్,నియాజ్, సందాని, మాభాష, సాబీర్, నిసార్అహ్మద్, జిలానీ బాషా, తాజు, అంజాద్, ఇర్ఫాన్, అజహర్ పాల్గొన్నారు.

## వర్గ విభేదాలు విడనాడి పార్టీ విజయానికి కలిసి పని చేస్తాం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న మండలంలో ఉన్న వైకాపా నాయకులు కార్యకర్తలు వర్గ విభేదాలు విడనాడి పార్టీ విజయానికి అందరూ కలిసి పనిచేస్తారనిదకాపా మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు అన్నారు. కార్వేటినగరం ఎంపీపీ లతా బాలాజీ నివాసంలో వైసీపీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ సంక్షేమ ఫలాలు తిరిగి అమలు కావాలంటే జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయాలన్నారు. నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బలిజ సంఘం సమావేశం విజయవంతం చేయండి



**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** చిత్తూరు బలిజ సంఘం సమావేశాన్ని ఆ సంఘం అధ్యక్షులు ఓ యం. రామదాసు అధ్యక్షతన మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్ నివాసం వద్ద గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ వంగవీటి రాధాతో బలిజ ఆత్మీయ సమావేశాన్ని చిత్తూరు నగర పరిధిలోని ఎస్టేట్‌లోని లోకనాథ నాయుడు కల్యాణ మండపం నందు జరుగును. చిత్తూరు నియోజకవర్గంలోని బలిజ సంఘ నాయకులు బలిజ యువత. అధిక సంఖ్యలో పాల్గొని బలిజ ఆత్మీయ సమావేశం విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఓయమ్ రామ్ దాస్. మనోహర్ మాజీ ఎమ్మెల్యే, కటారి హేమలత, చిత్తూరు మార్కెటింగ్ కమిటీ మాజీ అధ్యక్షులు ఖజూర్ బాలాజీ, చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, కాజూరురాజేష్, చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ యూత్ అధ్యక్షులు యశ్వంత్ కిషోర్, సతీష్, రామ్మూర్తి, విజయ్, పురుషోత్తం, చలపతి, ఎం.జానకి రామ్, కంద, హేమాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

**– రూ.2 లక్షల విలువజేసే సొత్తు స్వాధీనం : సీఐ తమీమ్ అహ్మద్**



నిందితుడు అరెస్టు చూపుతున్న రూరల్ పోలీస్ స్టేషన్ పోలీసులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తిరుపతి పరిసర ప్రాంతాల్లో రెండు చోరీ కేసుల్లో దొంగను తిరుపతి రూరల్ పోలీసులు అరెస్టు చేసి అతని వద్ద నుంచి రెండు లక్షల రూపాయల విలువజేసే బంగారం వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ తమీమ్ అహ్మద్ తెలిపారు. గురువారం తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో స్వాధీనం చేసుకున్న సొత్తును నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నిందితుడు తిరుపతి నగర పరిధిలోని జీవకోన నవజీవన్ కాలనీకి చెందిన మణి(30)గా గుర్తించారు. పలు కేసుల్లో ముద్దాయిగా ఉండి జైలు జీవితం అనుభవించి వచ్చాడన్నారు. గతంలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్పీ ఆదేశాలు మేరకు కేసు దర్యాప్తు చేపట్టామన్నారు. ఈ క్రమంలోనే తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ముద్దాయిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా నిందితుడు చోరీలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైందన్నారు. చోరీల సొత్తును స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి నిందితున రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లింలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** నెలపొడువునా పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు చేస్తూ గురువారం ఈద్ ఉల్ పితర్ పండుగ సందర్భంగా ఉపవాస దీక్షలు విరమించి ఎంతో సంతోషంగా రంజాన్ పండుగ జరుపుకుంటున్న ముస్లీమ్ సోదరులను పలమనేరులోని ఈద్గా నందు కలుసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసినియోజకవర్గంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఈద్గా నందు ప్రత్యేక ప్రార్థనలలో పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రాభి వృద్ధి



**కోట, మేజర్‌న్యూస్:** అభివృద్ధి, సంక్షేమం అమలు కావాలంటే ప్రజలు ఎన్డీఏ అభ్యర్థి విజయానికి సహకరించాలని గూడూరు నియోజకవర్గ అభ్యర్థి పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ముందుగా తిన్నెలపూడి గ్రామంలో సుష్మా రెడ్డి ఆధ్వర్యంలో పాశం సునీల్ కుమార్‌ను గజమాలలతో సత్కరించి రోడ్ షో నిర్వహించారు. అనంతరం తిమ్మనాయుడుపాలెంలో మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా వేడుకలతో, తప్పెట్లు తాళాలతో గజమాలలతో సత్కరించి కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు.వెంకన్నపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి సూపర్ – 6 పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వచ్చే ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి పాశం సునీల్ కుమార్‌ను గెలిపించాలన్నారు. చంద్రబాబు నాయుడు సీఎం అయిన వెంటనే మెగా డీఎస్సీపై తొలి సంతకం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గండవరం సుష్మా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మద్దాలి సర్వోత్తమ్ రెడ్డి, టిడిపి రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి పలగాటి భాస్కర్ రెడ్డి, బీసీ నాయకులు తీగల సురేష్ బాబు, మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి,వెంకన్నపాలెం సర్పంచ్ మధు యాదవ్, జలీల్ అహ్మద్,వాకా విజయభాస్కర్ రెడ్డి ,నెల్లూరు మోహన్ రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, శంషుద్దీన్, అనుక్, మురళి, మరి నాగభూషణం, టిడిపి నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ విద్యార్థులకు భగవద్గీత శ్లోకాల పోటీలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** భావిభారత పౌరులైన విద్యార్థుల్లో మానవీయత, నైతికతత, ఆధ్యాత్మికల విలువలను, ఉన్నత చారకత్వ సంపదను పెంపొందించాలనే సంకల్పంతో జాతీయ గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు భగవద్గీత శ్లోకాలు, భావాల రాత పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆ సమితి అధ్యక్షుడు డాక్టర్ మేడసాని మోహన్ తెలిపారు. గురువారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన సమితి ప్రతినిధులతో కలిసి భగవద్గీత వంచి శ్లోకాల భావాలతో కూడిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంచి శంకరమఠం పీఠాధి జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతీ స్వామి వారి ఆశీస్సులతో కృష్ణతేజ విద్యాసంస్థల చదలవాడ కృష్ణమూర్తి సహకారంతో సెప్టంబర్ లో కృష్ణతేజ డిగ్రీ, పీజీ కళాశాలలో ఈ పోటీ పరీక్షలు ఉంటయాని తెలిపారు. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.18,000లు, రూ.15,000లు, రూ.12,000లు అందజేస్తారన్నారు. అలాగే 15 మంది విద్యార్థులకు రూ.2016లు చొప్పున మొత్తం లో రూ.30,240లు ప్రోత్సాహక బహుమతులు ఇస్తారన్నారు. ఈ రాత పోటీ పరీక్షలలో పాల్గొనే విద్యార్థులు దరఖాస్తు ఫారం పూర్తి చేసి ఫారంతో పాటు రూ.108లు ప్రవేశ రుసుం చెల్లించి దరఖాస్తులను సమితికి అందజేయాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తులు పూర్తి ఇచ్చిన విద్యార్థికి రాత పోటీ పరీక్షకు సిలబస్‌గా నిర్ణయించిన సంక్షిప్త భగవద్గీత పుస్తకాన్ని అందజేస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు 9949805107ను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో జాతీయ గీతా ప్రచార సమితి ఫౌండర్ రాజబోయిన వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. సుధాకర చౌదరి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, అంకమ నాయుడు, రాజేంద్రప్రసాద్, జయ రాజు పాల్గొన్నారు.



భగవద్గీత వంచి శ్లోకాల భావాలతో కూడిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



చంద్రగిరి, మేజర్ న్యూస్: అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు జ్యోతిరావు పూలే ఎంతగానో కృషి చేశారని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట ముని తెలిపారు . తిరుపతి జిల్లా చంద్రగిరి పట్టణంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు చిత్రపటానికి పూనుమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట ముని మాట్లాడుతూ దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశారన్నారు. భార్య సావిత్రిబాయి ఫులే తో కలసి దేశంలో మొదటి సారిగా మహిళా విద్యకు మార్గదర్శకాలు రూపొందించి మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించారని ఆయన పేర్కొన్నారు. బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో పూలే ప్రారంభించారని తెలిపారు .వితంతువుల కోసం ఒక గృహాన్ని స్థాపించారు. అందరికి విద్య యొక్క ఆవశ్యకతను సమర్థించిన మొదటి సంస్కర్త పూలే అయిన కొనియాడారు. సామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారత దేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ పూలే తన గురువు అని డా బి.ఆర్. అంబేద్కర్ ప్రకటించారు.సమాజంలో వెనుకబడినవర్గాల ప్రజలు, మహిళల అభ్యున్నతికోసం చేసిన కృషికి పూలేకి 'మహాత్మ' బిరుదు ఇచ్చారు. మహాత్మ పూలే 1890 నవంబరు 28న కన్నుమూశారు.ఈ కార్యక్రమంలో. జ్యోతిరావు పూలే. మండలాధ్యక్షులు వెంకట ముని. ప్రధాన కార్యదర్శి రావూరి చంద్రశేఖర్. తిలక్ యాదవ్. డాక్యుమెంట్ రైటర్ కేశవులు. ఎస్ రామ్మూర్తి. నరేష్ నాయుడు. గోపాల్ సత్య. బాలసుబ్రమణ్యం ఆచారి. మొదలగు వారు పాల్గొన్నారు.

# వెకాపాలోకి వలసల జోరు

**– పార్టీ కండువాలు కప్పి స్వాగతించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** మండలంలో వైఎస్ఆర్సీపీకి రోజు రోజుకు బలం మరింత పెరుగుతోంది. వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి మద్దతు పలికేందుకు టీడీపీ నుంచి తరలివచ్చే వలసల జోరు ఊపందుకుంది. గురువారం మండలంలోని కేకే పురం పంచాయతీ పరిధిలోని 9 కుటుంబాలు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సీపీ కండువాలు కప్పుకున్నారు. వారంతా ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి జై కొట్టారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ఈ వేడుకకు తుమ్మలగుంట ఎమ్మెల్యే నివాసం వేదికైంది. ఈ సందర్భంగా పార్టీలో చేరిన కేకే పురం పంచాయతీ కుటుంబాలకు ఇరువురు అండగా ఉంటామంటూ భరోసా కల్పించారు.ఈసందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పరితపించే నాయకుడు సీఎం జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందజేసిన ఘనత ఒక్క వైఎస్ఆర్సీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. చంద్రగిరి నుంచి నన్ను అఖండ మెజారిటీ తో గెలిపించి ఈ స్థానాన్ని సీఎం జగన్ కు కానుకగా అందిద్దామని కోరారు. టిడిపి నుంచి వైఎస్ఆర్సీపీలో చేరిన తొమ్మిది కుటుంబాల సభ్యుల్లో దేశయ్య, సుబ్రహ్మణ్యం, గంగయ్య, కృష్ణయ్య, వెంకటయ్య, లక్ష్మీదేవి, శ్యామల, దాక్షాయిని, సుభాషిని, చలపతి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి తిరుపతి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు జ్యోతి, పార్టీ నాయకులు జానకి రాముడు, పూర్ణ, రాంబాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు లో వైసీపీ నుండి టీడీపీలోకి భారీగా చేరికలు

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** రూరల్ మండలంలోని దివిపాలెం పంచాయతీ వైసీపీ నుండి 2000 వేల కుటుంబాలు టీడీపీలో చేరాయి. గూడూరు మాజీ ఎమ్మెల్యే ఎన్డీఏ అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ దివిపాలెం పంచాయతీ నుండి సీనియర్ నాయకులు పిట్టి నాగరాజు, నరేష్‌ల ఆధ్వర్యంలో పంచాయతీలోని పంచాయతీలోని వేములపాలెం, మధురెడ్డి కాలనీ, సుందరయ్య కాలనీ, చవటపాలెం ఎస్సీ కాలనీల నుండి దాదాపుగా 2000 వేల కుటుంబాలు టీడీపీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో పంచాయతీ నందు వేల కోట్ల రూపాయులతో అభివృద్ధి పనులు చేసాం. ఇక్కడ వేసున్న సీసీ రోడ్లు టీడీపీ ప్రభుత్వం హయాంలో వేసినవే.ఇక్కడ స్థంబాలకున్న వీధి లైట్‌లు గతంలో వేసినవే. ఈ ప్రభుత్వ పాలనలో ఒక్క అభివృద్ధి పని జరగలేదు. మీరు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా రేపు చంద్రన్న ప్రభుత్వంలో పంచాయతీ మరింత అభివృద్ధి చేసి చూపుతాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ ఛైర్మెన్ హరిశ్చ%శీ%ద్ర రెడ్డి,పులిమి శ్రీనివాసరావు,మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లు రాజు, మైనారిటీ నాయకులు %ాఖ% చాన్ బాషా,వాటంబేటీ శివకుమార్, ముమ్మడి అమరేంద్ర, మారుబోయిన దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



## వైకాపాలోకి ఊపందుకున్న వలసలు

**- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**



శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పులా ఆనంద్, గాజుల శ్రీనివాసులు, చిరంజీవులు వారి అనుచరులు గురువారం ఎమ్మెల్యే య్యపు మధుసూదన్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధిని చేసి చూపిస్తు అలాగే వారు చేస్తున్న ఎన్నో సేవా కార్యక్రమాలకు ఆకర్షితులమై మా వంతు 2024 ఎన్నికల్లో మధుసూదన్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించడం కోసం ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉన్నం వాసు నాయుడు, లోకేష్ యాదవ్, పగడాల రాజు, భాస్కర్ ముదిరాజ్, సిద్ధులు గారి మురళి, అంజూరు లక్ష్మణ గిరిబాబు, చంద్రరాజు, కంట ఉదయ్ కుమార్, పసల కుమార్, రామచంద్ర రెడ్డి, కోవి చంద్రయ్య నాయుడు, గరికపాటి చంద్ర, చింతామణి పాండు, శరవణ, బాబు, గంగాధరం, మాతయ్య, పాండు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతి రావ్ పూలే జయంతి వేడుకలు



**పలమనేరు, మేజర్‌న్యూస్:** బడుగు బల హీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్ర మానికి మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూజలు చేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మేధావి, గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని మాజీ మంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆర్. వి. బాలాజీ,పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు, ఆర్.బి.సి కుట్టి, గిరి, నాగరాజు, బి.ఆర్.సి కుమార్, లాయర్ రవి,గంటవూర్ వెంకటరమణ, భాస్కర్ యాదవ్, రోషన్,తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను మండలంలోని న్యాయ సేవా ప్రజా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి, పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యాయ సేవా ప్రజా పరిరక్షణ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఉత్తరాది హరిప్రసాద్ మాట్లాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే 19వ శతాబ్దంలో గొప్ప సంఘసంస్కర్తలొ ఆగ్రా గాన్యుడన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీల విద్యకు కృషి చేసిన గొప్పవ్యక్తిని కొనియాడారు. మూడు నమ్మకాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం చేసి, జనాభా ప్రతిపాదన ఉద్యోగాలు ఇవ్వాలని బ్రిటిష్ ప్రభుత్వానికి చూయించిన మహనీయుడు పూలేన్నారు. ఈ కార్యక్రమం లో గుండ్లూరు కృష్ణమూర్తి,బస్టాండ్ శేఖర్,వాసు మొబైల్స్ అధినేత వాసు,వి.ఆర్.ఓ కేశువులు ,అంబేద్కర్ భవనం అధ్యక్షులు బ్యాంకు రెడ్డెప్ప,కూరపర్తి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

**- ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**



చంద్రగిరిలో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్

**చంద్రగిరి, మేజర్‌న్యూస్: పవిత్ర** రంజాన్ పండగను ముస్లింలు చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. నూతన దుస్తులు ధరించి చిన్నా పెద్దా తేడా లేకుండా ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ముస్లింలకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఈద్ ముబారక్ తెలియజేశారు. చంద్రగిరి సమీపంలోని రెడ్డివారిపల్లి ఈద్గా మైదానం చేరుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అంతకుముందు ముస్లింలు మోహిత్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు.. ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. మానవాళికి క్రమశిక్షణ, ధర్మాన్ని, దయాగుణాన్ని ప్రబోధించే పండగ రంజాన్ అని కొనియాడారు. చంద్రగిరి నియోజకవర్గం భిన్న మతాలకు, విభిన్న సంస్కృతులకు నిలయంగా ఉందన్నారు. హిందువులు, ముస్లింలు సోదర భావంతో మెలుగుతామన్నారు. మత సామరస్యాన్ని పెంపొందించే విధంగా రంజాన్ వేడుకల్లో కలిసి మెలసి పాల్గొంటామని తెలియజేశారు. సీఎం జగనన్న ప్రభుత్వం ముస్లింలకు ఇచ్చిన ప్రాధాన్యతను వివరించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా చంద్రగిరిలో రూ.1.66 కోట్లతో షాదీ మహల్ నిర్మాణం శరవేగంగా సాగుతుందన్నారు. అలాగే తిరుపతి రూరల్ మండలం తనపల్లిలో రూ.30 లక్షలతో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. చంద్రగిరిలోని 16 వేల ముస్లిం కుటుంబాలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఏటా రంజాన్ కానుకలు అందజేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సారి ఎన్నికల కోడ్ నేపథ్యంలో సాధ్యం కాలేదన్నారు. అలాగే 75 మసీదుల్లోని మత గురువులకు తగిన గౌరవం ఇచ్చామన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే తమ బతుకులకు భరోసాగా ఉంటుందని, ఆయనే సీఎం కావాలని ముస్లింలు ముక్తకంఠంతో కోరారు. 2024 ఎన్నికల్లో సీఎం జగనన్నను, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఆశీర్వదించాలని ముస్లిం పెద్దలు, అన్నదమ్ములు, అక్క చెల్లెలును చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కోరారు.

**- అందరిపై అల్లా ఆశీస్సులు ఉండాలి - టీడీపీ యువనేత "పులివర్తి వినీల్"**

ప్రతి ఏడాది హిందూ, ముస్లింలు కలిసి రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. గురువారం పవిత్ర రంజాన్ పర్వదినాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా గురువారం చంద్రగిరి, దామినేడు, పుదిపట్లలో ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పులివర్తి వినీల్ ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపారు. అనంతరం పులివర్తి వినీల్ మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నామే రంజాన్ పర్వదినమన్నారు.

### వెదురుకుప్పంలో...

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని వెదురుకుప్పం మండలంలోని వేపెరి గ్రామంలో ముస్లింలు వైభవంగా రంజాన్ వేడుకలను గురువారం జరుపుకున్నారు. ముస్లిం మత పెద్దలు మసీదులో ప్రత్యేక ప్రార్థనలను చేశారు. చిన్న, పెద్దలు ఆ లింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. మండలం లోని తాటిమాకులపల్లి, పచ్చికాపలం గ్రామాల్లో రంజాన్ వేడుకలు వైభవంగా జరిగాయి.

### పెనుమూరులో...

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ముస్లింల అతి పవిత్రమైన రంజాన్ పండుగ గురువారం పెనుమూరులో నూరాని మసీదు ముస్లింలు ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు నిర్వహించారు. ముస్లింలకు అతి పవిత్రమైన ఈ రంజాన్ పండుగను నెలరోజులపాటు కఠోర దీక్షలో ఉపవాసాలు ఉండి నెల రోజులు చివరి రోజున నెలవంకను దర్శించుకుని మరుసటి రోజు ఈ రంజాన్ పండుగను ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. ఈ పండుగలో పేద ధనిక తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు కొత్త బట్టలు ధరించి, అల్లా రసూల్ ప్రార్థనలు చేపడతారు. అనంతరం పెనుమూరు నూరని మజ్జిద్ నుండి ముస్లిం లు ఐక్యమత్యంగా కలిసి ఈద్గా వద్దకు ర్యాలీగా ఈద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలతో నమాజు నిర్వహించారు. అనంతరం ఒకరికి ఒకరు అవలింగనం చేసుకుంటూ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పెనుమూరు నూరని మసీదు ముస్లిం పెద్దలు , యువకులు తదితరులు పాల్గొన్నారు.

### నాయుడుపేటలో...

**నాయుడుపేట మేజర్‌న్యూస్:** ముస్లింలు పవిత్ర రంజాన్ ప్రార్థనలు గురువారం నాయుడుపేటలోని జామియా మసీదు వద్దగల షాది మంజిల్‌లో ఘనంగా జరుపుకున్నారు. ప్రపంచ మానవాళికి ఆదర్శనీయంగా, ఆచరణాత్మకంగా సూక్తులు, ఆదేశాలతో అవతరించిన చిట్ట చివరి దైవ గ్రంథం దివ్య ఖురాన్ అవతరించి న మాసం రంజాన్ మాసాన్ని ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఏకైక సేవ దేవుని పట్ల అచంకల విశ్వాసంతో ఈ మాసం అంతా భక్తి విశ్వాసాలతో ఉపవాస దీక్షను ఆచరించిన ద్వారా ఆకలి విలువ తెలుసుకొని, సాటి మానవునికి సహాయ పడాలనే దివ్య గ్రంథం పవిత్ర ఖురాన్ ఆదేశాలను పాటిస్తూ తమ శక్తి కొద్దీ పేదలకు సహాయం చేస్తూ ప్రతి ముస్లిం సోదరుడు సమ సమాజ నిర్మాణానికి పాటుపడతారు. పట్టణంలోని ఉన్న సుమారు 11 మసీదుల పరిధిలోని ముస్లింలంతా ఈ రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించి స్నేహితులకు పేదలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

### చౌడేపల్లిలో...



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** చౌడేపల్లి మండల వ్యాప్తంగా ముస్లింలు ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. గురువారం రెండు మసీదుల నుంచి ముస్లిం సోదరులు ర్యాలీగా చెడుగుట్ల పల్లి రోడ్డు వైపు ఉన్న ఈద్గా వద్దకు చేరుకున్నారు. అక్కడ మతపెద్దల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరినొకరు ఆ లింగనం చేసుకొని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. అదేవిధంగా దాదేపల్లి,ఖాన్ షాబ్ మిట్ట, గుట్టకుపల్లి, ఏ కొత్తకోట, కోటూరు, అంకుతోటపల్లి, మర్రిమాకులపల్లి, కాగతి, లద్దిగం తదితర గ్రామాల్లోనూ ముస్లిం సోదరులు ఈద్గా మసీదుల్లో ప్రార్థనలు చేశారు హిందూ ముస్లింల సఖ్యతను చాటుతూ సహపంక్తి భోజనాలు నిర్వహించారు.



వెదురుకుప్పంలో ప్రార్థన చేస్తున్న ముస్లింలు, పెనుమూరులో ఈద్గా వద్దకు ర్యాలీగా వెళ్తున్న ముస్లింలు, నాయుడుపేటలో పార్థన చేస్తున్న ముస్లింలు

# జిల్లా వ్యాప్తంగా ఘనంగా రంజాన్ వేడుకలు

## - పలు రాజకీయ ప్రతినిధులు, ప్రముఖుల రంజాన్ శుభాకాంక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పవిత్రమైన రంజాన్ సంబరాలు గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో సామరస్యత చాటుతూ ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను జరుపుకున్నారు. ప్రతి ఏటా ఎంతో పవిత్రతతో, భక్తి శ్రద్ధలతో ముస్లింలు రంజాన్ మాసంలో నెల రోజుల పాటు నిష్టతో ఉపవాస దీక్షలు చేసి చివరి రోజు నెల వంకను దర్శించుకొని ముస్లింలు భక్తి ప్రవత్తులతో రంజాన్ వేడుకలు జరుపుకోవడం' అనవాయితీ. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగానున్న ఈద్గా, దర్గాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. ముస్లింల సామూహిక ప్రార్ధనలకు అవసరమైన సౌకర్యాలతో రంజాన్ సామూహిక ప్రార్థనలకు సన్నిద్ధమైయ్యాయి. దీంతో రాత్రి నెల వంకను సందర్శించిన ముస్లింలు గురువారం ఉదయం రంజాన్ ఈదుల్ ఫితర్ ప్రత్యేక నమాజుకై ఆయా ప్రాంతాల్లో ఈద్గా, దర్గాలకు చేరుకున్నారు. రంజాన్ పర్వదినాన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపేందుకు పలువురు రాజకీయ ప్రతినిధులు, ప్రముఖులు సామూహిక నమాజ్ ప్రాంతాలకు చేరుకొని ముస్లింలను ఆప్యాయంగా పలకరిస్తూ వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. దీంతో ఈద్గా, దర్గాల వద్ద జన సందడితో కిటకిటలాడాయి. పేద ధనక తేడా లేకుండా ముస్లిం సోదరులందరూ సామూహికంగా ఈద్గా మైదానాల్లో, మసీదుల్లో ప్రార్ధనలు చేసి ఆందోత్సవాలతో అప్యాయతను పంచుతూ అలింగనంతో ఈద్ ముబారక్ తెలుపుతూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అల్లాను స్మరిస్తూ ఈదుల్ ఫితర్ ప్రత్యేక నమాజును చేపట్టి తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. ప్రతి ముస్లిం ఇంట కుటుంబం, బంధువులతో రంజాన్ సందడి నెలకొంది. కుటుంబసభ్యులు, బంధువుల మధ్య రంజాన్ సంబరాలు జరుపుకొని తమకు తోచిన ధాన ధర్మాలు తేదీ తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఇందులో భాగంగా తిరుపతి ఎస్వీయూనివర్సిటీ సమీపంలోనున్న ఈద్గా మైదానంలో రంజాన్ వేడులను ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్, ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయరెడ్డి, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, దంపురి భాస్కర్ యాదవ్, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, జనసేన పార్టీ నగర అధ్యక్షుడు రాజారెడ్డి, టిడిపి నగర అధ్యక్షుడు వట్టిగుంట శంకర్ నారాయణ, యశ్వంత్ రెడ్డి, మధుతో పాటు వివిధ పార్టీ నేతలు, పలువురు ప్రముఖులు హాజరై ముస్లింలను ఆప్యాయంగా పలకరిస్తూ అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రంజాన్ ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేసి రంజాన్ విశిష్టతను గురించి తెలియజేశారు. ప్రభుత్వ ఖాజా సయ్యద్ షఫీ అహ్మద్ ఖాదరీ, కౌన్సిల్ సభ్యుడు ఎస్.బాబు, ఈద్గా కమిటీ అధ్యక్షుడు ఖాధర్ భాషా, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు ఎస్కే.బాబు, మైనారిటీ కార్పొరేషన్ ఫైనాన్స్ డైరెక్టర్ ఇమ్రాన్, ఇమామ్, మహ్మద్ రఫీ, షాదీమహల్ చైర్మన్ గపూర్, ముస్లిం జేఏసీ చైర్మన్ ముత్తూజా, మహబూబ్ బాషా, షేక్ మున్నా, షంషేర్, ముస్లిం పెద్దలు, ముత్తవల్లీలు, కార్పొరేటర్లు, వైఎస్ఆర్సీపీ నేతలు, ముస్లిం లు పాల్గొన్నారు.





**సామూహిక నమాజ్ లో ఉద్రిక్తత...**

ఈద్గా మైదానంలో ముస్లింలందరూ సామూహిక నమాజ్ ప్రారంభానికి ముందుగా ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. ఈద్గా మైదానంలో రంజాన్ ప్రార్థనల్లో జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ప్రచారం చేస్తున్నారని ఆయనపై ముస్లిం మైనార్టీ నేతలు మండిపడ్డారు. పవిత్ర రంజాన్ రోజున నమాజ్ కు వచ్చి శుభాకాంక్షలు తెలపాలె తప్ప ప్రచారం ఏమిటంటే ప్రశ్నించారు. మీరు చేస్తున్నది సరైనది కాదని హెచ్చరించారు. ఆరణి శ్రీనివాసులు వద్ద మైక్ ను లాక్కొని ఇక్కడి నుండి వెళ్ళాలని సూచించారు. జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు తీరు వల్ల ముస్లింలలో వారిలో వారు కొట్టుకునే విధంగా చేశారు. మత పెద్దలు కలగ చేసుకోవడంతో గొడవ సద్దుమణిగింది.

# వైకాపా అభ్యర్థి మేరీగ మురళి సుడిగాలి పర్యటన

**కోట, మేజర్న్యూస్:** మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్సీ గూడూరు వైఎస్ఆర్సిపి అభ్యర్థి మేరీగ మురళీధర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సుడిగాలి పర్యటన చేశారు. గురువారం మండలంలోని ప్రతి గ్రామంలో నాయకులను, ప్రజాప్రతినిధులను, కార్యకర్తలను కలుసుకుంటూ వారికి భరోసా ఇస్తూ ముందుకు సాగుతున్నారు. వచ్చే ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా మేరీగ మురళి వ్యూహాలు రచిస్తున్నారు. కోట మండలంలో అత్యధిక మెజారిటీ లక్ష్యంగా వైసిపి క్యాడర్ కు భరోసా ఇస్తున్నారు. మండలంలోని రాఘవాపురం, కేశవరం, మద్దాలి, ఊ నుగుంటపాలెం, రుద్రవరం ,చంద్రశేఖరపురం, విద్యానగర్, కొక్కపాడు, దొరువు కట్ట ,వెంకన్నపాలెం, తిన్నెలపూడి గ్రామాలలో పర్యటించారు. ఈయన వెంట వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకులు కొడవలూరు ధనంజయ రెడ్డి, మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, ఎర్రటపల్లి మధుసూదన్ రెడ్డి ,సురేంద్ర నాథ్ రెడ్డి, దేవా రెడ్డి నాగూర్ రెడ్డి, పల్లె బళ్ళు విజయ సారధి రెడ్డి, ఉలవకాయల ప్రసాద్, శ్రీరామ్ గురుస్వామి, యువ నాయకులు చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి, పాదర్తిరాధాకృష్ణారెడ్డి, ఉప్పల్ ప్రసాద్ గౌడ్, దేవా రెడ్డి నాగూర్ రెడ్డి ఎంపీపీ దాసరి అంజమ్మ, జడ్పిటిసి కోటయ్య, ఎస్.కె మోబిన్ భాషా, చిట్టేటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# జ్యోతిరావు పూలే విగ్రహానికి ఘన నివాళులు



**తిరుపతి అర్బన్, మేజర్న్యూస్:** మహాత్మ జ్యోతిబాపూలే 197వ జయంతి సందర్భంగా వేమన విజ్ఞాన కేంద్రం నందు జ్యోతిబాపూలే కి పుష్పమాలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లారపు నాగార్జున వేమన విజ్ఞాన కేంద్రం కార్యదర్శి మాట్లాడుతూ విద్యలేక వివేకంలేదు. వివేకంలేక నీతిలేదు. నీతిలేక పురోగతిలేదు. పురోగతిలేకవిత్తం లేదు విత్తం లేకనే శూద్రుడు అధోగతిపాలయ్యాడు. అనంతరం ఆకాశవాణి విశ్రాంత సంచాలకులు ఆకుల మల్లేశ్వర రావు మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబాపూలే అని, మహిళల విద్య కోసం అనేక పాఠశాల లను నెలకొల్పి మహిళా విద్య కోసం అహర్నిశలు కృషి చేశారని, తన భార్య సావిత్రిబాయి పూలే గారికి చదువు నేర్పించి మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా స్థానం సంపాదించారని వితంతువుల పిల్లలను అక్కున చేర్చుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేమన విజ్ఞాన కేంద్రం, జెవివి నాయకులు దామోదరం,నడ్డి నారాయణ, రెడ్డెప్ప, ముఖేష్, తమట రామచంద్రారెడ్డి, మురళి ,నాగ రాజు,డా"బాలాజీ, ఓ వెంకటరమణ, భాగ్యలక్ష్మి ,మునిలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప సంఘసంస్కర్త పూలే : ఎస్పీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** సమాజంలోని అసమానతులను రూపుమాపేందుకు ప్రేమించి నిరంతరం శ్రమించి సమ సమాజ స్థాపనకు కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ కొనియాడారు. పూలే జయంతి సందర్భంగా గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి జిల్లా ఎస్పీ పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. మహాత్మా జ్యోతిబా పూలే సంఘసంస్కర్త, కుల వ్యతిరేక కార్యకర్త, ఆలోచనాపరుడు రచయిత అన్నారు. విద్య, అణగారిన వర్గాల అభ్యున్నతి, అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేశారని తెలిపారు. భారతదేశంలో మహిళా విద్యకు విప్లవాత్మక అడుగు అని, ఆడ శిశువుల హత్యలకు వ్యతిరేకంగా తన గళాన్ని వినిపించారన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాడిన విజేతగా, అసంఖ్యాక ప్రజలకు ఆశాజనకంగా సామాజిక సమానత్వం, మహిళా సాధికారత విద్యను పెంపొందించడం కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడారు. అప్పట్లో నీటి ఎద్దడిని అధిగమించేందుకు, నీటి సంక్షోభం పరిష్కారానికి ఉద్యమాలు చేసిన గొప్ప ఆలోచనాపరుడు జ్యోతిబా పూలే అని అన్నారు. దోపిడీకి గురైన కులాల వ్యక్తులకు సమాన హక్కులు సాధించడం సమాజ లక్ష్యంగా పోరాడారని తెలిపారు. పూలే తన అనుచరులతో కలిసి సత్యశోధక్ సమాజ్' ని స్థాపించి నవ భారతావని నిర్మాణానికి విశేష కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు అడ్మిన్ వెంకట్రావు, ఏఆర్. శ్రీనివాస రావు, డిఎస్పీలు. భాస్కర్ రెడ్డి ఎస్బి, రవీంద్ర రెడ్డి ఏఆర్, రమణయ్య ఏఆర్, ఆర్ఐలు, క్యాంపు కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# భువనేశ్వరి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** స్థానిక డీబీఆర్ హాస్పిటల్ వెనుకనున్న యాలమూరి పార్క్ లో నూతనంగా ఏర్పాటు చేసిన భువనేశ్వరి పెయిర్ ఎగ్జిబిషన్ ను గురువారం రాత్రి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ డాక్టర్ శిరీష హాజరై భువనేశ్వరి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ నిర్వాహకుడు బి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరంలో గత 25 ఏళ్లుగా భువనేశ్వరి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ద్వారా ప్రపంచంలోని ఏడు వింతలతో పాటు అత్యంత ప్రాముఖ్యత కలిగిన దైవ క్షేత్రాలు ఫారిన్ సిటీస్ వంటి అనేక రకాల ముఖద్వారాలతో సరికొత్త రీతిలో ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసి అశేష ప్రజాధరణ పొందడం జరిగిందన్నారు. ఈ ఏడాది పెద్దలను, పిల్లలను సరికొత్త అనుభూతిని కలిగించే విధంగా 200 అడుగులకు పైగా 50 పెద్ద చేప ముఖ్యద్వారంతో ఆకర్షణీయంగా ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశామన్నారు. అంతేకాక ఎగ్జిబిషన్లో సుమారు వివిధ గృహోపలంకరణల వస్తువులతో కూడిన వంద స్టాల్స్ పాటు మనస్సును ఉత్తేజపరిచేలా 40కిపైగా ఎమ్యూజ్మెంట్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. అంతేకాక ఎగ్జిబిషన్లో ఈ ఏడాది ప్రత్యేక ఆకర్షణగా అవేంజర్స్ ప్రత్యేక షోను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి రోజూ సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఎగ్జిబిషన్ నడుస్తుందని, ప్రవేశం టిక్కెట్ ధర కూ. 50లుగా నిర్ణయించామన్నారు. వేసవి సెలవుల్లో ఇటు పిల్లలకు, అటు పెద్దలకు, కుటుంబ సమేతంగా అందరికి చక్కటి ఆహ్లాదాన్ని, ఆనందాన్ని, ఉత్తేజాన్ని కలిగించేలా ఏర్పాటు చేసిన భువనేశ్వరి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ను ప్రజలందరూ తిలకించి ఆనందభరితులు కావాలని ఆయన కోరారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ నిర్వాహకుడు శ్రీనివాస్ సతీమణి వివి. లక్ష్మి, కుటుంబ సభ్యులు, దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, యాలమూరి శ్రీనివాసులు రెడ్డి, యలమూరి నరేంద్ర రెడ్డి, పులిగోరు బుజ్జి, ఎగ్జిబిషన్ మేనేజర్ సిబ్బంది పాల్గొన్నారు.



ఎగ్జిబిషన్ ను ప్రారంభిస్తున్న మేయర్ డాక్టర్ శిరీష

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి
వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా
తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా
అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# సామాజిక విప్లవకారుడు పూలే



**చిత్తూరు జిల్లా టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి**

**పుత్తూరు, మేజర్ న్యూస్ :** ఆధునిక సమాజంలో కుల నిర్మూలన ఉద్యమాలకు బీజం నాటిన తొలి వ్యక్తి సామాజిక సంస్కర్త జ్యోతిరావ్ పూలేననిచిత్తూరు జిల్లా టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి అన్నారు. 197వ మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా తిరుపతి జిల్లా బాలాజీ కాలనీలో ఉన్న పూలే విగ్రహానికి గజమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. షణ్ముగరెడ్డి మాట్లాడుతూ ఆ మహాశయుని స్పూర్తితోనే బడుగు బలహీన వర్గాలకు రాజకీయాల్లోనూ, అధికారంలోనూ ప్రాధాన్యం కల్పించి, బీసీల పార్టీగా తెలుగుదేశం పేరొందిందన్నారు. వెనుకబడిన వర్గాలకు ఉపప్రణాళిక తెచ్చిన ఘనత తెలుగుదేశానిదే అని చెప్పుకోగలుగుతున్నామంటే, అందుకు ప్రేరణ పొందింది కూడా పూలే ఆశయాల నుంచే, జ్యోతిరావ్ పూలే స్పూర్తితోనే బీసీలకు మరిన్ని హామీలు ఇచ్చారు. తాము అధికారంలోకి వచ్చాక బీసీలకు 50 ఏళ్లకే నెలకు రూ.4,000ల పింఛన్ ఇస్తామని అన్నారు. 1 లక్ష 50 వేల కోట్ల రూపాయలతో బీసీ సబ్ ప్లాన్ అమలు చేస్తామని చెప్పారు. బీసీల స్వయం ఉపాధికి ఐదేళ్ళలో రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తామని తెలిపారు . వృత్తిదారులకు ఆదరణ పథకం ద్వారా రూ.5 వేల కోట్ల విలువ చేసే పరికరాలను అందిస్తామన్నారు. చంద్రన్న బీమా పథకాన్ని పునరుద్ధరించి, పరిహారాన్ని రూ.10 లక్షలకు పెంచుతామని, పెళ్లి కానుక రూ.1 లక్షకు పెంచు తామని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరిస్తామని, చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కోసం అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తాం... బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తెచ్చి బీసీలకు భద్రతను కల్పిస్తాం, బీసీలకు శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలను అందజేస్తామని అన్నారు. పుత్తూరు మునిసిపల్ మాజీ చైర్మన్ బి. ఆర్ యుగంధర్, 9వ వార్డ్ కౌన్సి లర్ అశోక్ రాధా, పుత్తూరు పట్టణ ఉపాధ్యక్షులు ఎలమలై రెడ్డి, 26వ వార్డు ఇన్చార్జ్ లక్ష్మీపతి, పుత్తూరు పట్టణ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు అడుసుమల్లి నవీన్, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్యత వర్ధిల్లాలి

**జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం శ్రీకాళహస్తి పట్టణంలో లేని లోటు ఎవరు తీర్చగలరు. జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో లేని లోటు ఇంతవరకు ఎవరో తీర్చలేక పోయారు అనేదానికి పూలే జయంతిని పురస్కరించుకొని నివాళులు అర్పించడానికి కనీసం ఒక్క విగ్రహం కూడా లేకపోవడం చాలా చాలా దౌర్భాగ్యం. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఉన్నది ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలే అత్యధిక సంఖ్యలో ఉన్నప్పటికీ ఐక్యత లేని మనం జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలో మనమందరం జీవత్సవంలాగా ఉండిపోవడమే తప్పు , కనీసం ఇకనైనా కూడా మనలో మనం ఏకమై ప్రపంచ మేధావి అయినటువంటి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గురువుగా స్వీకరించిన మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటుకు ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ వర్గాలు, అంబేద్కర్ భావాజాలం కలిగిన ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేసి మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం మన శ్రీకాళహస్తి పట్టణంలో ఏర్పాటు చేసి మన ఐక్యతను చాటుకోవాల్సిందిగా ప్రతి ఒక్కరిని కోరారు

## పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన రిటర్నింగ్ ఆఫీసర్

**పుత్తూరు, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పుత్తూరు పురపాలక సంఘం పరిధిలోని 43 పోలింగ్ కేంద్రాల నందు మౌలిక వసతులను నగరి, నియోజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్, ఆర్డిఓ వెంకట్ రెడ్డి, కమిషనర్ కే ఎల్ ఎమ్ ఎన్ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్ నందు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు సూచించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించారు. సెక్టోరల్ ఆఫీసర్ డిప్యూటీ ఎక్సిగిటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, టిపిఓ వి ఎల్ ఎన్ మూర్తి, ఏఈ వేణు మనోహర్, మున్సిపల్ ఏఈ లు ఎస్ కార్తికేయ, హేమ శేఖర్, బి ఎల్ వో లు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



**శాంతిపురం మేజర్ న్యూస్...**శాంతిపురం మండలంలో పలు గ్రామాలలో గురువారం రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. రంజాన్ ఉపవాస దీక్షలు విరమించి మరుసటి దినం ఈద్ ఉల్ పితర్ పండుగని నిర్ణయించి అల్లా రక్షణ కరుణ అందరూ పొందాలన్న ఆశయంతో కొత్త వస్త్రాలు ధరించి పరిమళ ద్రవ్యాల వాతావరణంతో ధనిక బీద తేడా లేక సహృదయాలతో అందరికీ మంచి జరగాలని అలింగనం చేసుకొని ఉదయం గ్రామ వీధులలో పండగ సందర్భంగా యువత రంజాన్ కు సంబంధించిన పాటలు పాడుతూ అందరిని మసీదుకు రావాలని చెప్తూ మసీదులకు చేరుకున్నారు. మసీదులు నుండి ప్రార్తనలు చేసుకుంటూ ఊరి బయట ఈద్గా లో మంచి బుద్ధి జ్ఞానం ప్రవర్తన ఆరోగ్యాన్ని ప్రసాధించాలని అల్లాను స్మరిస్తూ భక్తి శ్రద్దలతో నమాజ్ చేసుకున్నారు ఈ పండుగ సందర్భంలో ఆధ్యాత్మిక చింతనతో ద్వేషాలను విడనాడి ప్రేమాను రాగాలతో అలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ రంజాన్ పండు గని మండలంలోని రాళ్ళబు దుగూరు, ములుగు కృ ష్ణాపురం, డుంకుమాని పల్లి, కేపీ మిట్ట, శాంతిపురం మరియు పలు గ్రామాల ముస్లిం సోదర్లు రంజాజ్ పండుగని భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు.

### కోటలో ఘనంగా రంజాన్ వేడుకలు

**కోట,మేజర్ న్యూస్...**కోట మండలం లో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలో పలుచోట్ల కోట పట్టణంలోని శ్యామ సుందర పురం ఈద్గా లో రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈద్గా స్థలదాత అల్లా రెడ్డి సురే ఖమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈమెను ముస్లిం సోదరులు ఘనంగా శాలువాలతో సత్కరిం చారు. పండుగ సందర్భంగా మసీదులు, ఈద్గా ప్రాంగణాన్ని విద్యుత్ దీపాల అలంకరణతో అలంకరించారు. శవ్వాల్ నెల ప్రారంభ సూచికగా బుధవారం సాయంత్రం నెలవంక దర్శనంతో కొందరు ముందస్తు శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. గురువారం ముందుగా మసీదులలో ఈదాలలో పండుగ రోజు అల్లాహ్ కు కృతజ్ఞతా భావం వ్యక్తం చేసుకునేందుకు ముస్లింలు ఏర్గాలకు వెళ్లి రెండు రకాల ఈద్-ఉల్-ఫితర్ వాజిల్ నమాజ్ చేశారు. నెలరోజుల తమ విభాతత్ లు ఫలించా యని సర్వ మానవాళి సుఖంగా ఉండాలని ఆకాంక్షిస్తూ అల్లా తో దువా చేశారు. ఈద్గాలతోపాటు మసీదుల్లో కూడా ఈద్-ఉల్-ఫితర్ కి నమాజ్ నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై నాగబాబు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముతాఫర్ షేక్ ఖాదర్, జడ్పిటిసి మోబిన్ భాష, సంధాని భాష, షేక్ రఫీ, షేక్ షేరాజ్, ముస్లిం సోదరులు, పాల్గొన్నారు.



## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు తమ్ముళ్లు ఘనంగా నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో అణిచివేతకు, అవకాశాలకు దూరమై కుల వివక్షతను ఎదుర్కొనే దళిత బహుజన వర్గాలకు ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యాలయంలో కుప్పం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు జెఎంసీ మురళి,ప్రధాన కార్యదర్శి వెంకటరమణ,మండల బీసీ సెల్అధ్యక్షులు,ఈశ్వర్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు ఆదర్శప్రాయుడు జ్యోతిరావు పూలే

**సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య.**



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహానికి మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా సూళ్లూరుపేట శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య చేతుల మీదుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మరియు మహిళల విద్య కోసం పాటుపడిన మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు భావితరాలకు ఆదర్శప్రాయం అని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ చైర్పర్సన్ కటకం దీపిక, మాజీ ఎన్డీసీసీ డైరెక్టర్ కలికి మాధవ రెడ్డి,సులూరుపేట ఎంపీపీ అనిల్ రెడ్డి,పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కటకం జయరామయ్య,వైసీపీ సీనియర్ నాయకులు పేర్నాటి రాహుల్,మాజీ ఏఎంసి డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి,నల్లురి ప్రకాష్,పేట చంద్రారెడ్డి,అన్నమేటి చంద్రారెడ్డి మల్లికార్జునరెడ్డి, మారం రెడ్డి ముత్యాల రెడ్డి,రెహమతుల్లా,సాదు మోహన్, సోషల్ మీడియా కన్వినర్ నారాయణరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ విందు



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**రంజాన్ పండుగ సందర్భంగా నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ గురువారం నిర్వహించిన ఆత్మీయ విందులో ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్,మాజీ ఏఎంసి ఛైర్మన్ శిరసనం భేటీ విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ జడ్పిటిసి పేరం శెట్టి శ్రీరాం ప్రసాద్, పార్టీ యువ నాయకులు నెలవల రాజేష్ , గూడూరు సుధీర్ రెడ్డి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్ మొదలగు వారు పాల్గొని ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్ మాట్లాడుతూ ఈ మాసం అంతా భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు నిర్వహించి జరుపుకుంటున్న రంజాన్ పండుగ ముస్లిం సోదరులకు పవిత్రమైన వ్యక్తి తెలియజేశారు.

## శ్రీవారి సేవలో పాల్గొన్న గీతాంజలి మళ్లీ వచ్చింది

**తిరుమల, మేజర్న్యూస్:**తిరుమల శ్రీవారిని గీతాంజలి మళ్లీ వచ్చింది చిత్ర బృందం సభ్యులు దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపీ విరామ సమయంలో చిత్ర కథానాయకి అంజలి, కథానాయకుడు శ్రీనివాస్ రెడ్డి, చిత్ర దర్శకుడు శివ, చిత్ర రచయిత కోన వెంకట్లు స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు సమర్పించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల చిత్ర బృందం సభ్యులు మాట్లాడుతూ సినిమాకు ప్రేక్షకుల వద్ద నుంచి పాజి టివ్ రెస్పాన్స్ వస్తుందన్నారు. గీతాలి హిట్ అయినా విధంగా గీతాలి మళ్లీ వ చ్చింది కూడా ఘనవిజయం సాధిస్తుందన్నారు. ఇక గ్యాంగ్ ఆఫ్ గోదావరి, గేమ్ చేంజర్ సినిమాల్లో నటిస్తున్నట్లు తెలిపారు



# ఘనంగా మల్లం చంద్రమౌళి రెడ్డి జన్మదిన వేడుకలు





**చంద్రగిరి, మేజర్ న్యూస్...**చంద్రగిరి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, నరసింగాపురం సింగల్ విండో అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మల్లం చంద్రమౌళి రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం తొండవాడ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, ఫోన్ ద్వారా మల్లం చంద్రమౌళి రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని, మల్లం చంద్రమౌళిరెడ్డి తుమ్మలగుంటలో కలసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మల్లం చంద్రమౌళి రెడ్డిని సత్కరించారు. తొండవాడ గ్రామంలో పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చంద్రగిరి మండల పడమర డివిజన్ పార్టీ అధ్యక్షుడు అగరాల దేవారెడ్డి, తొండవాడ సర్పంచ్ మల్లం దీపిక రెడ్డి, ఉప సర్పంచ్ బొందు సుధాకర్ రెడ్డి, తొండవాడ జి

### ఘనంగా సర్కరించిన వైఎస్ఆర్ సీపీ నాయకులు

ల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ కుమార్ ఆచారి, ఆధ్వర్యంలో మల్లం చంద్రమౌళి రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మల్లం చంద్రమౌళి రెడ్డి మాట్లాడుతూ తనపైన ఇంత ఆధరాభిమానాలు చూపిస్తున్న నాయకులు, కార్యకర్తలు ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పై చూపి ఆయన విజయానికి దోహదం చేయాలన్నారు. తాను పుట్టినరోజు వేడుకలు చేసుకోకూడదని తలిచానని, మోహిత్ రెడ్డి గెలిచిన తర్వాతే చేసుకోవాలని నిర్ణయించుకున్నానన్నారు. అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇలా వేడుకలు నిర్వహించడం ఎప్పటికీ మరిచిపో నన్నారు. చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని, తొండవాడ పంచాయతీలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గెలుపుకు అహర్నిశలు కృషి చేయాలన్నారు. తొండవాడ పంచాయతీ పరిధిలో మోహిత్ రెడ్డికి మెజారిటీ వచ్చేటట్లు కష్టపడితే, రానున్న రోజుల్లో ప్రతి కార్యకర్తను మోహిత్ రెడ్డి మరిచిపోరన్నారు. పలు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# 12 న ఈవిఎం ల రాండమైజేషన్ ప్రక్రియ

## జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర



**తిరుపతి మేజర్ న్యూస్** ఈ నెల 12వ తేదీన ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ జరగనున్నదని దీనికి సంబంధించి నియోజకవర్గాలలోని ఇంటర్మీడియట్ స్ట్రాంగ్ రూమ్ లు పక్కాగా ఉండాలని సంబంధిత అధికారులను జా యింట్ కలెక్టర్ ధ్యానచంద్ర ఆదేశించారు. గురువారం ఉదయం ఆర్. ఓ లు, ఏ.ఆర్. ఓ లు, సెక్టోరల్ అధికారులు, తహశీల్దార్లు, ఎం.పి.డీ.ఓ లు, మునిసిపల్ కమిషనర్లతో , క్లెయిమ్ లు, ఎంసి.సి. , పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాలపై జాయింట్ కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన ఈవీఎంల రాండమైజేషన్ ప్రక్రియ జరగనున్నదని దీనికి సంబంధించి అన్ని నియో జకవర్గాలలోని ఇంటర్మీడియటరీ స్ట్రాంగ్ రూములు పక్కాగా ఉండాలని అన్నా రు. గ్రామ వార్డు స్థాయిలలో ఇంకనూ ఉన్న బ్యానర్లు, పోస్టర్లను ఇతర ఉల్లంఘ నలను తొలగించాలని ఎక్కడ కూడా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘ నలు జరగకుండా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయా లేదా అని సంబంధిత బిఎల్వోలు, సెక్టార్ అధికారులు సరి చూసుకోవాలని దీనిని తహశీల్దార్లు పర్యవే క్షించాలని అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ పెంచల కిషోర్ సంబంధిత ఆర్.ఓ లు, ఏఆర్ఓ లు, తహశీల్దార్లు, ఎం.పి. డి.ఓ లు, మునిసిపల్ కమీషనర్లు, జిల్లా నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా పూలే జయంతి వేడుకలు

**తిరుపతి రెవిన్యూ మేజర్ న్యూస్ :** మహాత్మ జ్యోతిరావు పూలే 197 జయంతిని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో మహతి ఆడిటోరిములులో మహాత్మ జ్యోతిరావు పూలే 197 జయంతిని ఘనంగా నిర్వహించారు. అందులో టిటిడి ఎస్ డబ్ల్యు యు ఎఫ్ (సి ఐ టి యు) నాయకులు టీటీడీలోని అన్ని సంఘాల నాయకులు ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు మహాత్మ జ్యోతిరావు పూలే గారు1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారాలో జిల్లా లో పూలె గారు జన్మిచారు తన చిన్నతనం లోనే అనేక అవమానాలు ఎదుర్కొన్నారు చదువుకునే క్రమంలో యూఎస్ రైటర్ తమ స్పైన్ రాసినటువంటి రైట్స్ ఆఫ్ మాన్ పుస్తకాన్ని చదివి అందులోని సారాంశాన్ని ఆపోసన పుచ్చుకొని పౌర హక్కులు మానవ హక్కులఉద్యమకారుడుగా రూపాంతరం చెందా రు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గోల్కొండ వెంకటేశం గౌరవ అధ్యక్షులు వి వెంకటరమణ అధ్యక్షులు కాటా గుణశేఖర్ ప్రధాన కార్యదర్శి మల్లారపు నాగార్జున ఉపాధ్యక్షులు వి ఆదిలక్ష్మి మహిళా కార్యదర్శి శ్రీలక్ష్మి మహిళా కార్యదర్శి కొమ్మా రెడ్డప్ప వర్కింగ్ ప్రెసిడెంట్ దార రవి కుమార్ జాయింట్ సెక్రెటరీ ఏ నరేష్ ఉపాధ్యక్షులు పి మోహన్ మూర్తి జాయింట్ సెక్రటరీ మునేంద్ర తదితరులు పాల్గొన్నారు

### ప్రతి సామాన్యుడికి

# సంక్షేమ పథకాలు అందాయి:మంత్రి పెద్దిరెడ్డి



**గంగవరం మేజర్ న్యూస్ ...** గడిచిన నాలుగున్నర సంవత్సరాల వైయస్సార్ పరిపాలనలో ప్రతి సామాన్యుడికి సంక్షేమ పథకాలు తమ ఇంటి వద్దకే అందాయని మంత్రి పెద్దరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని సాయి నగర్‌లో ఆర్ వి ఆర్ టవర్స్ నందు గంగవరం వైసిపి నాయకులతో మంత్రి పెద్దిరెడ్డి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులను ఉద్దేశించి పెద్దిరెడ్డి మాట్లాడుతూ 2019 సార్వత్రిక ఎన్నికల్లో గంగవరం మండలంలో ఎమ్మెల్యే వెంకటే గౌడను 6 వేల ఓట్లు పైగా మెజారిటీ తో గెలిపించుకున్నారు. రాబోవు 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూడా మీ అభ్యర్థి వెంకట గౌడలో ఆరువేల కంటే ఎక్కువ మెజార్టీతో గెలిపించుకోవాలనినాయకులను కోరారు. అదేవిధంగాజగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రతి పేదవాడు లబ్ధి పొందారని అందుకుగాను మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడానికి ప్రతి నాయకుడు తమ వంతు కృషి చేయాలన్నారు. అలాగే ప్రతి కుటుంబంలో చిన్నచిన్న విషయాలతో మనస్పర్ధలు రావడం సహజమేనని అలాగే మన కుటుంబంలో కూడా ఎవరికి ఎన్ని మనస్పర్ధలు ఉన్నా వాటిని అందరూ మర్చిపోయి కలిసికట్టుగా పనిచేసి మీ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటే గౌడని, ఎంపీ అభ్యర్థి రెడ్డప్పని, మళ్లీ అత్యధిక మెజార్టీతో గెలిపించుకుం టారని ఆశిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటే గౌడ, ఎమ్ పి రెడ్డెప్ప, కృష్ణమూర్తి,సి వి కుమార్, సుభాష్ చంద్రబోస్, మాజీ మార్కెట్ చైర్మన్ ప్రహ్లాద, ఎంపీపీ రెడ్డెప్ప, స్థానిక సర్పంచ్ చంద్రమ్మ, మోహన్ రెడ్డి, గిరిరాజా రెడ్డి, చలపతి రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,మహేష్,అనిల్, రెడ్డి ప్రసాద్,సుమంత్,తదితరులు పాల్గొన్నారు.

## 197వ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



**కోట,మేజర్ న్యూస్ ...**కోట మండల పరిధిలోని బిజెపి మండల కార్యాలయంలో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జ్యోతిరావు పూలే కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు రమేష్ బాబు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి వారి విద్యాభివృద్ధికి ఎనలేని కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త, మానవతావాది మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే మొట్టమొదట పేద ,బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుకోవాలని వాళ్లు జ్ఞానవంతుల కావాలని మొట్టమొదట కోరుకున్న వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. ఆయన ఆశయాలకు,ఆకాంక్షలకు బద్ధులై ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సారంగం రమేష్ బాబు, ఉపాధ్యక్షులు మస్తానమ్మ ,ఓబీసీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# టిటిడి ఈఓ గా ధర్మారెడ్డి అనర్హుడు



### అవినీతిపై సిబిఐ విచారణ కోరుతాం : బిజెపి డిమాండ్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా ధర్మారెడ్డి అనర్హుడని, యోగా తిష్ట వేసి అధర్మ పాలన చేస్తున్న ఈవోను వెంటనే చేయాలని ప్రభుత్వాన్ని బిజెపి నాయ కులు వరప్రసాద్, పొన్నగంటి భాస్కర్ డిమాండ్ చేశారు. గురువారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. టిటిడిఈఓ గా ధర్మారెడ్డి తిరుమల లో తిష్ట వేసుకుని అక్రమాలకు పాల్పడుతున్నారని, ఆయన చేసే అక్రమాలపై ప్రశ్నిస్తే గుండాల చేత మీడియా ద్వా రా ఉద్యోగులు రాజకీయ మాటలను ద్వారా దాడులు చేస్తున్నారని ధ్వజ మెత్తారు. తిరుపతిలో అభివృద్ధి పేరిట అక్రమాలు చోటు చేసుకున్నాయని, వందల కోట్ల రూపాయలు టీటీడీ ని ధులు దారి మళ్లించి రోడ్ల నిర్మాణాల పేరిట కమిషన్లకు కక్కుర్తి పడ్డార న్నా రు. ఈవో అక్రమాలకు ఎమ్మెల్యే భూ మన ధర్మారెడ్డి పూర్తి సహకారం అం దించారని దీనిపై కేంద్ర ఎన్నికల కమి షన్ ఫిర్యాదు చేశామని చెప్పారు. బిజెపి నాయకురాలు పురందేశ్వరి ద్వా రా ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘా నికి ధర్మారెడ్డి అక్రమాలపై ఫిర్యాదు చే యడం జరిగిందన్నారు. అంతేకాకు ండా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ కు టీటీడీ నుంచి నిధులు మళ్లిం చడమే కాకుండా పార్టీకి విరాళాలు సేకరించడం టీటీడీలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని దేవుడి దర్శనాలు చేయిస్తూ, ధర్మారెడ్డి తాను ఒక పెద్ద దళారీలా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ ఈ విషయంపై ప్రజలు దృష్టి మ ళ్లించేందుకు బిజెపి నాయకుడు భాను ప్రకాష్ రెడ్డి పార్టీ నుంచి వచ్చిన నా యకులకు దర్శనానికి మర్యాదపూ ర్వ కంగా వెళితే దర్శనాల దళారి అంటూ ముద్ర వేయడం ఎంతవరకు సమం జసం అని ప్రశ్నించారు. ధర్మారెడ్డి ఒక అధికారిలా కాకుండా రాజకీయ నాయకుడిగా కుతంత్రాలతో వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. తాము చేసిన ఆరోపణలలో నిజాలు ఉన్నాయన్నారు. వాస్తవానికి ధర్మారెడ్డి మున్సిపల్ కమిషనర్ కేడర్ కంటే మించి లేరని అలాంటి అధికారిని ఏకంగా టిటిడి ఈవోగా నియమించడం వైఎస్ జగన్ కే చెల్లిందన్నారు. అలాగే మా ప్రశ్నలకు మీ దగ్గర సరైన జవాబులు ఉంటే ... మీ వైపు ధర్మ%శీ% ఉంటే వైసీపీకి మీరు కొమ్ముకాయకుంటే తిరుమల శ్రీవారి సన్నిధి, కాణిపాక ఆలయాలలో ప్రమాణం చేయాలని ధర్మారెడ్డికి సవాల్ విసిరారు. అలాగే తాము కూడా ప్రమాణం చేసి మా నేతలు చేసిన ఆరోపణలలో నిజాలు ఉన్నాయని నిరూపిస్తామని సవాల్ విసిరారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పొనగంటి భాస్కర్ మాట్లాడుతూ తిరుపతి రోడ్ల అభివృద్ధి పేరిట జరిగిన టిడిఆర్ బాండ్ల కుంభకోణంలో వందల కోట్ల రూపాయలు కమిషన్లు తీసుకున్న టిటిడి చైర్మన్ కరుణాకర్ రెడ్డి ఆయన కుమారుడు భూమన అభినయ్ రెడ్డి వారికి అన్ని విధాల సహకరించిన టీటీడీ ఈవో ధర్మారెడ్డి అక్రమాలపై బిజెపి పార్టీ అన్ని విధాలుగా పోరాడుతుందని, ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు సుబ్బు యాదవ్, దేవా, నాదముని పాల్గొన్నారు.

## వాకాడులో రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు



**వాకాడు మేజర్న్యూస్...** వాకాడు బి సి కాలనీ లోని జా మియా మసీదులో గురువారంరంజాన్ పండుగ సందర్భ ంగా ముస్లిం సోదరులు మత పెద్దల ఆధ్వర్యంలో ప్రతేక ప్రార్థనలునిర్వ హించారు. ఈ సందర్భంగా మత పెద్ద అ మీర్ మాట్లాడుతూ ఈ రోజు ముస్లింలకి ఎంతో పవిత్ర మైన రోజని రంజాన్ మాసం ప్రారంభిచినప్పటి నుండి అల్లా ఆశీర్వాదం కోసం ఎంతో భక్తి శ్రద్దలతో ఉదయం 4:30 ని నుండి సాయంత్రం 6:30 ని ల వరకు మం చి నీళ్లు కూడా ముట్టుకోకుండా ఉపవాసం ఉండి అల్లా ను ప్రార్థిస్తామని నేటితో ఉపవాసన్ని ముగించికోని అల్లా ఆశీర్వాదం కొరకు పిల్లలు , పెద్దలు , యువకులు భక్తి శ్రద్దలతో ప్రార్థనలు చేస్తామని తెలిపారు. గత సంవ త్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువ మంది పాల్గొ న్నారని తెలిపారు.



తిరుత్తని సుబ్రమణ్య స్వామిని దర్శించుకున్న మంత్రులు పెద్దిరెడ్డి, ఆర్కే రోజా

## సుబ్రహ్మణ్యస్వామిని దర్శించుకున్న మంత్రులు పెద్దిరెడ్డి, ఆర్కేరోజా

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** తిరుత్తణి సుబ్రమణ్యస్వామిని పంగుణికృత్తికను పురస్కరించుకొని రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి, ఆర్కేరోజా కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకున్నారు. ఉదయం ఆలయానికి విచ్చేసిన వారు ఆలయ ప్రదక్షిణం చేసి సుబ్రమణ్యస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అర్చనల్లో పాల్గొని దర్శించుకున్నారు. దర్శనానతంరం పలు అంశాలపై చర్చించుకున్నారు. తమది తండ్రి కూతుళ్ల సంబంధమని, మా మధ్య ఆప్యాయతానురాగాలు ఎప్పటికీ తరగదన్నారు. ఆయన మిధునన్నపై ఎంత ఆప్యాయతను చూపుతారో తన పట్ల కూడా అంతే ఆప్యాయతను చూపుతారని మంత్రి ఆర్కేరోజా ఈ సందర్భంగా తెలిపారు. ఆయన ఆశీస్సులు తనకు ఎప్పుడూ ఉంటుందన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుడు సేవలో పాన్ ఇండియా స్టార్ రాయి ప్రీతీష్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి జ్ఞాన ప్రసూనాంబ అమ్మ అమ్మవార్ల సేవలో పాన్ ఇండియా స్టార్ రాయి ప్రీతీష్ రెడ్డి గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి సీనియర్ జర్నలిస్ట్ కే వేణు యాదవ్, శ్రీకాళహస్తి సూర్య దినపత్రిక వి.సి. వెంకటయ్య, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. వేద పండితులు వేదాశీర్వాదం, ఆలయాధికారులు స్వామి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## అంబేద్కర్ జయంతి సందర్బంగా ఆటలపోటీలు



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** అంబేద్కర్ జయంతి సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ బాలికలు వసతి గృహం నందు విద్యార్థినులకు ఆటలపోటీలు నిర్వహించడమైనది. ఇందులో భాగంగా కబడ్డి,ఖో-ఖో,రన్నింగ్ రేస్ నిర్వహించడం జరిగింది. ఇందులో విన్నర్స్, రన్నర్స్‌కు బహుమతులు అంబేద్కర్ జయంతిరోజున ఇవ్వబడునని నిర్వాహకులు యస్సి హాస్టల్ వార్డెన్ సురేష్ కుమార్, దీపారాణి తెలిపారు. ఇదే బారులకు కూడా ఆటలు పోటీలు నిర్వహిస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో బ్యాంకు రెడ్డెప్ప,శెట్టిపేట శంకరప్ప, కూరపర్తి శ్రీనివాసులు,ఉత్తరాది హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** నడింపల్లి నారాయణరాజు జ్ఞాపకార్థం కొత్త వీరప్పల్లిలో గురువారం



నిర్వహించిన ఉచితంగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది నడింపల్లి పురుషోత్తం రాజు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ (ఠి) అది ఆక్స్ఫర్డ్ మెడికల్ కాలేజ్ హాస్పిటల్స్ అండ్ రీసెర్చ్ సెంటర్ వారిచే మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జనరల్ మెడిసిన్ జనరల్ సర్జరీ ఆర్థోపెడిక్ నేత్ర చికిత్స ఓ బిజీ అండ్ గైనకాలజీ ఫిజియోథెరపీ చెవి ముక్కు గొంతు చికిత్స పిల్లల చికిత్స ఎమర్జెన్సీ, ట్రూమాకేర్ ఈసీజీ ఎకో చర్మ రోగాలు దంత చికిత్స యూరాలజీ న్యూరాలజీ డయాలసిస్ కార్డియాలజీ ఒంకోవలజి వంటి 18 రకాల జబ్బులకు సంబంధించిన పరీక్షలు చేసి మందులను ఉచితంగా పంపిణీ చేశారు ఈ శిబిరంలో దాదాపు 500 మందికి పైగా రోగులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు అధిక సంఖ్యలో శిబిరంలో పాల్గొన్న వారికి ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఆక్స్ ఫర్డ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎన్ వి ఎల్ నరసింహ రాజు డైరెక్టర్ వై శ్రీనివాసరాజు ది ఆక్స్ఫర్డ్ మెడికల్ కాలేజీ వైద్య సిబ్బంది రాజు క్షత్రియ సంఘం నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

## గౌస్ బాషా మృతికి సంతాపం తెలియజేసిన అమరనాథ రెడ్డి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు పట్టణంలోని కాకాతోపుకు చెందిన ప్రముఖ వ్యాపారి గౌస్ భాష మృతి పట్ల మాజీ మంత్రి అమరనాథ రెడ్డి తన సంతాపాన్ని తెలియజేశారు. అనారోగ్య కారణాలతో మృతి చెందిన గౌస్ భాష భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబీకులను పరామర్శించి తన సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ సంతాప కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఖాజా పీర్, చాంద్ భాష, హనీఫ్, మాబాషా, నదీమ్ , కుట్టీ, గిరి, నాగరాజు, రోషన్,తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలోనే బీసీ'లకు సముచిత స్థానం

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీలో బీసీలకు సముచిత స్థానం కల్పించిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లకు దక్కుతుందని చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. గురువారం ఐతేపల్లి, పనపాకంలో జరిగిన జయహో బీసీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వైసిపి పాలనలో బీసీలు వెనకబడి పోయారని, బీసీ సంక్షేమానికి ఆనాడు చంద్రబాబు అనేక సంక్షేమ పథకాలు, వివిధ కార్పొరేషన్ ల ద్వారా చేయూత అందించారని, నేడు రాష్ట్ర ప్రభుత్వం అవి అన్నీ అమలు చేయకుండా బీసీలను చిన్న చూపు చూస్తోందన్నారు. బీసీల అభివృద్ధి



కోరుకునేది టిడిపి పార్టీ అని అన్నారు. ఈ రాష్ట్ర భవిష్యత్ దృష్ట్యా బీసీలు అందరు ఎకతాటిపైకి వచ్చి తెలుగుదేశం పార్టీ కి మద్దతుగా నిలవాలని కోరారు. అంతేకాకుండా బీసీలు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేసుకుంటేనే సాధ్యమవుతుందని తెలిపారు.

కలిసి శ్రమిద్దాం.. కలిసి పోరాడుదాం: నియోజకవర్గంలో దాదాపు లక్ష మంది బీసీలు ఉన్నారని అందరూ కలిసి శ్రమిద్దాం.. కలిసి పోరాడుదాం అని పులివర్తి నాని పిలుపునిచ్చారు. పిలుపు మేరకు సమాజంలో సగభాగమైన బీసీలను వైకాపా వేధిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసారు. బీసీల క్షేమం కోరి గతంలో తెలుగుదేశం పార్టీ మంజూరు చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాలను, 30కి పైగా పథకాలను రద్దుచేసి ఆర్థికంగా ఎదగకుండా అణగదొక్కారని ఆరోపించారు. మూడు వందలకు పైగా బీసీ లను చిత్రహింసలకు గురిచేశారు. వయస్సు తారతమ్యం లేకుండా కొందరిని చంపడం జరిగిందని, తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రాగానే బీసీల జోలికి రావాలంటేనే భయపడేలా బీసీ రక్షణ చట్టం తెలుగుదేశం పార్టీ తీసుకువస్తుందని తెలిపారు. అలానే బీసీల అభివృద్దే తమ ధ్యేయమని.. బీసీలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఉన్నతస్థానాలకు తీసుకువెళ్లేలా కృషి చేస్తామని తెలిపారు.

# ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి

### - బి.వి.ఎం శివశంకర్

**పలమనేరు, మేజర్ న్యూస్:** పట్టణ సమీపంలోని నల్లగుట్లపల్లె గ్రామానికి చెందిన రైతు బిడ్డ బి.వి.ఎం శివశంకర్ ను ఏపీ కాంగ్రెస్ పిసిసి ప్రెసిడెంట్ షర్మిలా రెడ్డి సహకారంతో పలమనేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బి.వి.ఎం శివశంకర్ ను నియమించడం జరిగింది. ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలోఆయనకాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోనుప్రజలకుకరపత్రాలను పంపిణీ చేశారు.ఈ నేపథ్యంలో చాప కింద నీరు లాగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. గురువారం నియోజకవర్గం లోని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. నేను ఈ ప్రాంత వాడినే కాబట్టి నా మీద ఆదరాభిమానులు చూపిస్తున్నారంటే నేను ఎన్ని జన్మలైనా మీ రుణం తీర్చుకుంటానన్నారు. అదేవిధంగా మీ కుటుంబంలో ఒకడిగా మీ తమ్ముడిగా అన్నగా నన్ను ప్రోత్సహిస్తున్న నియోజకవర్గ కుల మతాలకు ప్రాంతాలకు అతీతంగా మీరు నాపై చూపిస్తున్న అభిమానం ఎప్పటికీ ఇదేలాగా ఉండాలని ఆయన కోరారు. ప్రజల కష్టాలు ఏమిటో తనకు తెలుసునని తాను ఓ రైతు కుటుంబం నుండి జన్మించిన వాడని తెలియజేశారు. మీరు పండించే పంటలకుగిట్టుబాటు ధర కల్పించే విధంగా తాను కృషి చేస్తానన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తాను ముందుంటానని తెలిపారు. ఇప్పటికే పలమనేరు నియోజకవర్గం లో పలు సమస్యలు తన దృష్టికి వచ్చాయనితాను అధికారంలోకి వచ్చిన వెంటనేదేవాలయాలు అభివృద్ధి,మసీదుల అభివృద్ధి, పలమనేరు పెద్ద చెరువు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానన్నారు. అదేవిధంగా నియో జకవర్గంలోని పలు గ్రామాలలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని దానిపై ప్రత్యేక దృష్టి సాధిస్తానన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో మంచి సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేసే విధంగా ఉన్నాయన్నారు.గతంలో ఉన్నకాంగ్రెస్ పార్టీ నాయకులను గుర్తించి వారి వద్దకు వెళ్లి మాట్లాడుతున్నానని తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఇప్పటికే కర్ణాటక, తెలంగాణ, ప్రాంతాలలోని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అదేవిధంగా అనే ఏపీలో కూడా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసిగెలిపించాలని బి.వి.ఎం శివశంకర్ అభ్యర్థించారు.



# సాంఘిక అసమానతలు రూపు మాపడమే..పూలేకి అసలైన నివాళి

**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** సాంఘిక అసమానతులను రూపుమాపడమే.. జ్యోతిరావు పూలేకి మనమిచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు,కార్యదర్శివర్గ సభ్యుడు కంగారపు మురళి గురువారం జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా సిపిఎం నాయకులు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా కృషి చేసిన గొప్ప సామాజిక వేత్త, గొప్పమానవతావాది మహాత్మా జ్యోతి రావ్ పూలే అని కొనియాడారు.ఆయన ఆశయ సాధన సిపిఎం ముందు భాగంలో ఉంటుందని తెలిపారు. ఆయన ఆశయాలకు విఘాతం కలిగించేలా బీజేపీ ప్రభుత్వం,ప్రధాని నరేంద్ర మోడీ బీహార్‌లో చేసిన ఎన్నికల ప్రసంగం సనాతన ధర్మం గురించి ఆయన చెబుతున్న అబద్దాలను 150 సంవత్సరాల క్రితమే జ్యోతిరావు పూలే గారు సనాతన ధర్మం పేరుతో జరిగే కుల ఆధిపత్య విధానాలను ఖండించారని పేర్కొన్నారు.సనాతన ధర్మం పేరు తో స్త్రీలను విద్యకు దూరం చేస్తే ఆ కాలంలోనే అటువంటి



దురాగతాలను ఎదిరించి స్త్రీ విద్య అభ్యున్నతికి కృషి చేసిన మహానీయుడు జ్యోతి రావు పూలే అని కొనియాడారు.ఆదర్శాలు చెప్పటమే కాదు చేసి చూపిన మహానేత జ్యోతిరావు పూలే గారని ఆయన బాటలో పయనిస్తూ,రానున్న ఎన్నికలలో బిజెపి దాని మతోన్మాద,ప్రజా వ్యతిరేక విధానాలను,కార్మిక వ్యతిరేక విధానాలను ఓడించడం కోసం అందరం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జయచంద్ర, సాయి లక్ష్మీ, మాధవ్,వేణు, బుజ్జి, ఎన్.డి శ్రీను, పార్థసారథి, వినోద్ పాల్గొన్నారు.

## అల్లా దయతో అందరూ బాగుండాలి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఆ అల్లా దయతో ప్రజలందరు చల్లగా ఉండాలని మాజీ మంత్రి అమర్నాథరెడ్డి ఆకాంక్షించారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని గురువారం పలమనేరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో పట్టణ ముస్లిం సోదరులకు ఆయన రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఆయనను సన్మానించగా అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ సదర్ జాఫర్, లారీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షులు జిలాని, నాయకులు ఖాజాపీర్, చాంద్ బాషా,హనీష్, అమానుల్లా, మాభాష, ఇంతియాజ్, అస్లాం, నదీమ్, బాబాజాన్, అబ్దుల్లా,మౌలా, ఫయాజ్, రోషన్,తదితరులు పాల్గొన్నారు.



